Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్


ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న లోకేష్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

శనివారం 19 అక్టోబర్ 2024 తిరుపతి
సంపుటి 1 సంచిక 125 పేజీలు 08 వెల: రూ.6.00
Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# క్రమశిక్షణగా ఉందాం..!

## పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతల సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు

- టీడీపీ అధికారం కోసం కాదు... రాష్ట్రం, దేశం కోసం పని చేసింది
- ఐదేళ్లలో గత పాలకులు అన్ని వ్యవస్థలను నాశనం చేశారు
- దోచుకున్న సొమ్మును బస్తాల కొద్దీ ఖర్చు చేసినా గెలవలేకపోయారు
- చరిత్రలో లేని విధంగా కక్ష సాధింపులకు పాల్పడ్డారు
- మనం క్రమ శిక్షణగా ఉందాం...ప్రజల నమ్మకాన్ని నిలబెడదాం
- రోడ్లపై వాళ్లు గోతులు పెట్టెళ్లారు.. మనం పూడ్చుతున్నాం
- మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు గురించి ధైర్యంగా చెప్పండి
- ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు

**అమరావతి-సూర్య వాస్తవం**

'టీడీపీ ఏనాడూ పదవుల కోసం పని చేయలేదు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. అత్యంత శక్తివంతమైన పార్టీగా ఆవిర్భవించింది. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు టీడీపీ కీలక పాత్ర పోషించింది' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇంఛార్జులు, ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై నేతలకు దిశనిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మట్లాడుతూ... "125 రోజుల పాలనలో మనం చేసిన మంచి పనులు సమీక్షించుకుని ముందుకెళ్లాలి. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఎన్డీయే అధికారంలో ఉంది. మొన్నటి ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేశాయి. పార్టీని సమన్వయం చేసుకోవడంతో పాటు మద్దతు ఇచ్చిన ప్రజల ఆశలు నెరవేర్చాలి. గత ఐదేళు కార్యకర్తలు అన్ని విధాలా నష్టపోయి,



త్యాగాలు చేసి కష్టపడ్డారు. కార్యకర్తలు, నేతలు గత ఐదేళ్లలో పడ్డ ఇబ్బందులు ఎప్పుడూ చూడలేదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఏ విభాగంలోనూ ఆడిట్ చేయలేదు. కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించారు. ఇప్పుడు నిధులు అడుగుతుంటే గతంలో ఇచ్చిన నిధులకు యూసీలు అడుతున్నారు. పంచాయతీలకు ఇవ్వాల్సిన రూ.990 కోట్లు మళ్లించారు...దీంతో రూ.12 వందల కోట్లు రాకుండా పోయాయి. మనం వచ్చాక రూ.990 కోట్లు చెల్లించడం వల్ల రూ.12 వందల కోట్లు పంచాయతీలకు రాబోతున్నాయి. ఇవన్నీ గమనించిన రాష్ట్ర ప్రజలు నిర్ణయం తీసుకుని మనకు పెద్ద మెజారిటీ ఇచ్చారు. టీడీపీ కొత్తగా అధికారంలోకి

## ఇకపై అన్ని కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం

- సుప్రీంకోర్టు నిర్ణయం
- త్వరలో యాప్ ద్వారా అందుబాటులోకి




**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన విఎస్ సేన' కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిండే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిండే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి

- మిగతా 2లో..

## రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలి

- తీర్మానాన్ని ఆమోదించిన జమ్మూకాశ్మీర్ కేబినెట్
- తొలి సమావేశంలో నిర్ణయం



**శ్రీనగర్-సూర్య వాస్తవం**

కేంద్రపాలిత ప్రాంతం(యూటీ) జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హౌదాను పునరుద్ధరించాలని కోరుతూ జమ్మూకాశ్మీర్ కొత్త ప్రభుత్వం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజులకే నిర్వహించిన తొలి మంత్రివర్గ సమావేశం రాష్ట్ర హోదా పునరుద్ధరణను అత్యంత ప్రాధాన్యతాంశంగా భావించి, ఈ మేరకు తీర్మానం చేసింది. నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి తన ఎన్నికల మ్యానిఫెస్టోలో జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తి తిరిగి సాధిస్తామని స్పష్టంగా పేర్కొంది.. కేబినెట్ తీర్మానాన్ని ప్రతిపక్ష బిజెపి, పిడిపి విమర్శించాయి. . రాష్ట్ర హౌదాను కోరటం ద్వారా 2019, ఆగస్టు 5న కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఒమర్ అబ్దుల్లా పరోక్షంగా సమర్ధిస్తున్నారని పిడిపి నేత వాహీద్-ఉర్-రెహమాన్ పెర్రా ఆరోపించారు. ఆర్టికల్ 370పై ఎలాంటి తీర్మానం చేయలేదని ఆయన విమర్శించారు.

**మంత్రులకు శాఖల కేటాయింపు**

ఒమర్ అబ్దుల్లా తన కేబినెట్‌లోని ఐదుగురు మంత్రులకు శుక్రవారం శాఖలు

- మిగతా 2లో..

## నవంబర్ 28 నుంచి శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

- అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలి
- జెఈవో వీరబ్రహ్మం



**తిరుపతి-సూర్య వాస్తవం:** శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు నవంబరు 28 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి జెఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి అమ్మవారి ఆలయం, పుష్కరిణి, మాడవీధులు, నవజీవన్ కంటి ఆసుపత్రి సమీపంలోని

- మిగతా 2లో..

## పోలీస్ సంక్షేమానికి ప్రాధాన్యత

- 21 నుంచి అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు
- డీజీపీ ద్వారకా తిరుమలరావు



**అమరావతి-సూర్య వాస్తవం:** పోలీస్ సంక్షేమానికి, ఆరోగ్య భద్రత, హోమ్‌గార్డుల సంక్షేమా నికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. అమరవీరుల దినోత్సవాలను విజ యవంతం చేయాలని కోరుతూ మంగళగిరిలోని డిజిపి కార్యాల యంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 21 నుంచి 31 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నామని, దేశంలో అమరులైన వారి పేర్లన్నీ ఈ సందర్భంగా చదువుతామన్నారు. ఈ నెల 21న ఆరంభమయ్యే సంస్మరణ కార్యక్రమాలు ఈ నెల 31తో ముగుస్తాయన్నారు.

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## రెడ్‌బుక్ పేరు చెబితే..
# జగన్‌కు భయమెందుకు?

- క్యాలండర్ ప్రకారమే సూపర్ 6 పథకాల అమలు
- జగన్ లా కల్లబొల్లి కబుర్లు చెప్పం, చెప్పింది చేస్తాం
- అసత్యవార్తలు రాస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం
- ఎంఆర్‌పీ ధరలకే మద్యం విక్రయించేలా పకడ్బందీ చర్యలు
- విశాఖపట్నం విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

**విశాఖపట్నం-సూర్య వాస్తవం:** రెడ్‌బుక్ చూస్తే జగన్ ఎందుకు భయపడుతున్నారు? ఏ అధికారులు, వైసిపి నాయకులు చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను ఇబ్బంది పెట్టారో వారిపై చర్యలు తీసుకుంటానని చెప్పాను, దానికే నేను కట్టుబడి ఉన్నానని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. విశాఖ కోర్టు వెలుపల మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ...నేను అంబేద్కర్ రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్నాను, నేను పాదయాత్ర చేస్తుంటే జిఓ 1 తెచ్చి అడ్డుకోవాలని చూశారు, గతంలో టిడిపి తరపున వాదించిన అడ్వకేట్లపై కూడా దాడులు చేశారు, వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. 2019లో బ్లూమీడియా సాక్షి విశాఖ ఎడిషన్ లో నాపై ఫేక్ న్యూస్ పబ్లిష్ చేసింది. దానిపై నేను 75 కోట్లకు పరువునష్టం దావా వేశాను. వాదనలు, క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగుతోంది. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ వాహనంగానీ, వసతి వినియోగించలేదు. ఫ్లయిట్ టిక్కెట్లు కూడా నేనే కొనుక్కుంటున్నాను. ప్రజా జీవితంలో మేం బాధ్యతగా



- మిగతా 2లో..

# ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన బైకు

- తంబళ్లపల్లె మండలానికి చెందిన ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఘోరం జరిగింది. మదనపల్లి నుంచి తంబళ్లపల్లె కు వెళుతున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వెళ్లి బైకుతో బస్సును ఢీకొట్టడంతో అక్కడి కక్కడే ఇద్దరు యువకులు దుర్మరణం చెందినట్లు ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. మృతులు తంబళ్లపల్లి మండలం, మొలక వారి పల్లి పంచాయతీ చెట్లవారిపల్లి కు చెందిన యశ్వంత్ కుమార్ రెడ్డి(19), అజయ్ కుమార్ రెడ్డి (19) లుగా గుర్తించి మృతదేహాలకు పంచనామ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలోనికి మార్చురీకి తరలించి కేసు నమోదు అనంతరం దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

## మదనపల్లెలో 10 మందిపై కేసు నమోదు



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రి, అత్యవసర విభాగంలో ఈనెల 16వ తేదీ రాత్రి రెండు వర్గాలు బాహాబాహీకి దిగి పరస్పరదాడులు చేసుకున్నారు. దీంతో ఆసుపత్రి సిబ్బంది భయభ్రాంతులకు గురై విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు చేయడంతో ఆస్పత్రి అవుట్ పోస్టు కానిస్టేబుల్ భాస్కర్ నాయక్ ఇచ్చిన కంప్లైంట్ మేరకు 10 మంది పైన న్యూసెన్స్ కేసు నమోదు చేశామని రెండవ పట్టణ సిఐ రామచంద్ర తెలిపారు గాంధీ పురానికి చెందిన శివ వర్గీయులు, శశి వర్గీయులపై గొడవ చేసి కొట్టారని జిల్లా ఆస్పత్రిలో చికిత్సలకు వచ్చారు. రెండు వర్గాలు ఆసుపత్రిలో ఎదురుపడి అక్కడ కూడా పరస్పర దాడులు చేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఆస్పత్రి వైద్య సిబ్బంది భయభ్రాంతులకు గురై ఆస్పత్రి అవుట్ పోస్టు కానిస్టేబుల్ భాస్కర్ నాయక్ కు ఫిర్యాదు చేయడంతో అతను ఇచ్చిన కంప్లైంటు పై పునీత్ కుమార్, రేణుక, రమణమ్మ, రవి, సంధ్య, శశి, శివమ్మ, నాగమణి, అరుణ్, గంగులమ్మలపై న్యూసెన్స్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** నేడు మూడవ శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ప్రొద్దుటూరు ఏపిఎస్పిడిసిఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ప్రొద్దుటూరు 132 కెవి సబ్ స్టేషన్ రామేశ్వరం నందు 33 కెవి, పవర్ ట్రాన్స్ఫార్మర్స్ మైంటైనెన్స్ చేయుట కొరకు 33 కెవి ఐడిఏ ఫీడర్ మినహా, వివిధ 11కెవి ఫీడర్లు వాటి పరిధిలోని డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్ మైంటైనెన్స్ కొరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వివరించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## కంచి సముద్రంలో పల్లె పండుగ



**లేపాక్షి రూరల్, సూర్య వాస్తవం:** లేపాక్షి మండల పరిధిలోని కంచిసముద్రం గ్రామపంచాయతీ లో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులతో బీటి రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గంగ లక్ష్మమ్మ భూమి పూజ నిర్వహించి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు నాగరాజు జయప్ప, ఆనంద్ సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## గ్యార్మీ వేడుకలో పాల్గొన్న టీడీపీ నాయకులు

**గుత్తి, సూర్య వాస్తవం:** గుత్తి పట్టణం లోని టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ గుత్తి పట్టణం కోట వీధి 12 వార్డుకు చెందిన ఖాజా మైను నిర్వహించిన గ్యార్మి లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ టిడిపి అధ్యక్షుడు ఎంకె చౌదరి, ప్రతాప్, చికెన్ సీన గుత్తి మండలం మైనార్టీ సోదరులు, కలిశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి కార్యకర్తలు, జనసేన సైనికులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణగా ఉందాం..!







(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన పార్టీ కాదు...పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చాం. దేశ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించింది. దేశ రాజకీయాల్లో కీలక సమయాల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించింది. నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ ద్వారా ప్రభుత్వాలను ఏర్పాటు చేశాం. ఎలాంటి పదవులు ఆశించకుండా వాజ్ పేయ్ ప్రభుత్వంలో పని చేశాం. టీడీపీ ఒక విశ్వసనీయత కలిగిన పార్టీ. దేశం కోసం, రాష్ట్రం కోసం మాత్రమే పని చేసింది. ఒక నాయకుడికి, పార్టీకి విశ్వసనీయత రావాలంటే ఎంతో సమయం పడుతుంది.. దాన్ని పడగొట్టుకోవాలంటే తక్కువ సమయం చాలు. అది నాకైనా మీకైనా. ప్రతి ఒక్కరం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేద్దాం.' అని పిలుపునిచ్చారు.

### ప్రధాని మోదీ పట్టుదల, కృషి అందరికీ ఆదర్శనీయం

'ప్రధాని మోదీని చూసి నేర్చుకోవాల్సింది ఆయనకున్న పట్టుదల, కృషి. 3 సార్లు ప్రధాని అయినా మళ్లీ రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తున్నారు. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలను దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నారు. దేశంలో ఎవరికీ రాని విజయం మోదీ సాధించారంటే దాని వెనక కఠోరమైన శ్రమ, క్రమశిక్షణ ఉంది. పార్టీలో ఎవరూ తప్పు చేయకుండా చూసుకుంటున్నారు. రాష్ట్రంలో ఐదేళ్లు అరాచకం జరిగింది..దీంతో అంతా ఇబ్బంది పడ్డారు, బాధలు పడ్డారు. నన్ను కూడా అక్రమంగా జైల్లో పెట్టారు. ఆ సమయంలో పవన్ కళ్యాణ్ నన్ను కలిసిన అనంతరం కలిసిపోటీ చేస్తామని ప్రకటించారు. బీజేపీ కూడా కలిసి పోటీ చేయడానికి ముందుకు వచ్చింది. ఎన్నికల్లో పొలిటికల్ సోషల్ రీ ఇంజనీరింగ్ చేశాం. టీడీపీకి అండగా ఉన్న బీసీలకు ప్రాధాన్యం ఇచ్చాం. ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాని వర్గాలకు సీట్లు ఇచ్చాం. ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలి అని నినాదం ఇచ్చాం. ఇప్పుడు గెలిచాం కాబట్టి మన పని అయిపోయిందని అనుకోకూడదు పార్టీ నమ్ముకున్న వారికి కూడా పొత్తు వల్ల సీట్లు ఇవ్వలేకపోయాం. 65 మంది కొత్త ఎమ్మెల్యేలు వచ్చారు. యువత, చదువుకున్న వారు వచ్చారు. 18 మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు 80 మంది దాకా కొత్తవారు ఉన్నారు. పార్టీ కూడా కుటుంబం లాంటిదే. సమస్యలను పరిష్కరించుకుని ముందుకెళ్లాలి. అనుకున్న ఆశయం కోసం మనం పని చేయాలి. వైసీపీ చేయని తప్పు లేదు. ప్రజల్ని బెదిరించారు...అన్ని విధాలా దందాలకు పాల్పడ్డారు. అందుకే ప్రజలు 151 సీట్ల నుండి 11 సీట్లకు కుదించారు. వైసీపీ ప్రభుత్వం చేసిన దౌర్జన్యాలు, బెదిరింపులను తట్టుకుని నిలదొక్కుకున్నాం.. .ఎదిరించాం..అండగా ఉన్నాం. అందుకే చరిత్రలో లేని విధంగా 93 శాతం స్ట్రైక్ రేట్ తో సాధించాం. మన ప్రభుత్వంలో కక్షసాధింపులు ఉండవు...అలాగని తప్పు చేసిన వారిని వదిలిపెట్టం. గత ప్రభుత్వం మాదిరి కక్ష సాధింపులకు పాల్పడితే మనకూ వారికి తేడా ఉండదు. టీడీపీకి కొన్ని కుటుంబాలు అంకితం అయ్యాయి..

### ప్రాణాలకు పణంగా పార్టీ కోసం పని చేశారు.'

క్రమ శిక్షణగా ఉందాం...ప్రజల నమ్మకాన్ని నిలబెడదాం

'సంఘటిత శక్తిగా ఏర్పడి మంచిపని చేస్తేనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండాలి. ప్రభుత్వంలో చివరి ఉద్యోగి తప్పు చేసినా సీఎంను అంటారు. ఎన్డీయేలో ఏ కార్యకర్త తప్పు చేసినా అది సీఎం వైపే చూపెడతారు. పార్టీ, ప్రభుత్వం నుండి తలెత్తేవి నావైపే చూపిస్తారు. మీరు మంచి చేసినా, తప్పు చేసినా అవి పార్టీ, ప్రభుత్వానికి వర్తిస్తాయి. అందరికీ ఒకటే చెప్తున్నా....మనం ప్రవర్తించే ప్రధానమే మనకు వచ్చే మెజార్టీపై ఆధారపడి ఉంటుంది. ఈ నాలుగు నెలల పనితీరు ప్రోగ్రెస్ కూడా నా వద్ద ఉంది. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసంతో ప్రజలకు వాస్తవాలు చెప్పాలని 7 అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. అమరావతి, పోలవరం, విద్యుత్, మద్యం, ల్యాండ్ మాఫియా, లా అండ్ ఆర్డర్, ఆర్థిక వ్యవస్థపై ప్రజలకు పరిస్థితిని వివరించాం. గత ప్రభుత్వంలో మద్యం, ఇసుకను, గనులు ఇష్టారీతిన దోచేశారు. గంజాయి విపరీతంగా విక్రయించారు. ఎన్నో అత్యాచారాల వెనక గంజాయి మత్తే కారణం. రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారు. యేటా రూ.90 వేల కోట్లు వడ్డీలు చెల్లించాలి. భవిష్యత్ బాగుండాలంటే ఎన్డీయే ఉండాలని ప్రజలు విశ్వసించారు. మనపై ఉండే నమ్మకం, పవన్ కళ్యాణ్ పట్ల ఉన్న విశ్వాసం, కేంద్రం నుండి రాష్ట్రాన్ని కాపాడుతుందన్న నమ్మకంతోనే ప్రజలు గెలిపించారు.' అని గుర్తు చేశారు.

### దోచుకున్న సొమ్మును బస్తాల కొద్దీ ఖర్చు చేసినా గెలవలేకపోయారు

'ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలిస్తామని చెప్పాం...ఆ విధానం ప్రారంభమైంది డిసెంబర్ నాటికి పూర్తవుతుంది. దాదాపు 70 శాతం గ్రీవెన్స్ నాకు భూ సమస్యలపైనే వస్తున్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. యాక్ట్ రాకముందే ఇలా జరిగిదంటే వస్తే ఇంకేలా ఉండేదో ఆలోచించాలి. పట్టాదారు పుస్తకంపైనా వారి బొమ్మలు వేసుకున్నారు. హద్దులు మించి ప్రవర్తించారు. పింఛన్లు ఇచ్చిన మాట ప్రకారం రూ.1000 పెంచి ఇస్తున్నాం. రూ.6 వేలు దివ్యాంగులకు, రూ.10 వేలు కిడ్నీ బాధితులకు, పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. అన్నక్యాంటీన్లను 175 ప్రారింభించాం...203కు పెంచుతాం. ప్రతి నియోజకవర్గంలో ఒక క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. స్కిల్స్ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. 1వ తేదీనే ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు అందిస్తున్నాం. గత మద్యం విధానంలో జరిగిన దోపిడీపై విచారణ చేస్తూనే నూతన మద్యం పాలసీని తెచ్చాం. నూతన ఇసుక పాలసీ తెచ్చాం. అవతలి వారు చేసిన తప్పులు మనం చేస్తే ప్రజలు అనుమానిస్తే పార్టీ ఇమేజ్ దెబ్బతింటుంది. వారసత్వంగా వస్తున్న వ్యాపారం చేసుకుంటే ఏమీ కాదు...కానీ జోక్యం చేసుకుంటే ప్రతిష్ట దెబ్బతింటుంది. వైసీపీ నేతలు బస్తాలు బస్తాలు డబ్బులు దోచుకున్నారు. కోట్లు ఖర్చు పెట్టారు...కానీ గెలిచారా.? నమ్మకం లేకపోతే డబ్బుతో ఏ ఎన్నిక జరగదు. డబ్బులతో ఎన్నికలు జరిగితే 93 శాతం సీట్లు వచ్చేవి కాదు' అని అన్నారు.

### రోడ్లపై వాళ్లు గోతులు పెట్టెళ్లారు...మనం పూడ్చుతున్నాం

'విజయవాడద వరద సమయంలో రాత్రింబవళ్లు పని చేశాం. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో వరదలు వచ్చాయి. నీళ్లలోనే నడిచాం...అధికారులను నడిపించాం. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో స్వచ్ఛందంగా రూ.450 కోట్లపైన విరాళాలను ప్రజలు అందించారు. ఎప్పుడు వరదలు వచ్చినా క్యాంప్ లు పెట్టి వెయ్యి, లేదా రెండు వేలు ఇచ్చేవారు. కానీ మొదటి సారి దేశ చరిత్రలో ఒక్కో ఇంటికి రూ.25 వేలు ఇచ్చాం. వరద సమయంలో నీళ్లు, బిస్కెట్లు, పాలు అందించాం. ఆటోకు రూ.10 వేలు, రూ.3 వేలు బైక్ లకు ఇచ్చాం. డ్రోన్స్ ద్వారా ఆహారం అందించాం. దాదాపు 10 రోజులు ఉండి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చాం. 4.15 లక్షల మందికి రూ.618 కోట్లు పరిహారం కింద అందించాం. రైతులకు గత పాలకులు రూ.1674 కోట్లు బకాయిలు పెట్టారు...రాగానే అవి విడుదల చేశాం. రైతుల నుండి ధాన్యం కొంటే 48 గంటల్లోనే డబ్బులు అందించే విధానం మళ్లీ తీసుకొచ్చాం. రూ.4,500 కోట్ల నిధులతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పనులు ప్రారంభించాం...డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్న ప్రకటించారు. చేపట్టిన పనులు జనవరికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలోని రోడ్లన్నీ గోతులు పడ్డాయి. వాటి మరమ్మతులకు రూ.290 కోట్లు విడుదల చేశాం...మరో రూ.446 కోట్లు మళ్లీ విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. రూ.700 కోట్లు దాదాపు రోడ్లపై గుంతలు పూడ్చడానికి ఖర్చు అవుతుంది. సంక్రాంతికి ముందే రోడ్ల మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించాం. వాళ్లు గోతులు పెట్టారు...వాటిని మనం పూడ్చే కార్యక్రమం చేపట్టాం.' అని అన్నారు.

### చరిత్రలో లేని విధంగా గత పాలకుల కక్ష సాధింపులు

'రాజకీయాల్లో ఎప్పుడూ చూడని విధంగా గత పాలకులు కక్ష సాధింపులకు పాల్పడ్డారు. పార్టీ కార్యకర్తల ఆస్తులు, ఆధాయవనరులు నాశనం చేశారు. మన ప్రభుత్వంలో పనులు చేసిన వారికి బిల్లులు ఇవ్వకుండా విజిలెన్స్ విచారణ పేరిట నిలిపేశారు. మనం అధికారంలోకి వచ్చాక రూ.259 కోట్లు నీరుచెట్టు, రూ.50 కోట్లు నరేగాలో పెండింగ్ బిల్లులు ఇచ్చాం. కార్యకర్తలకు న్యాయం చేస్తేనే వారు మనకు అండగా ఉంటారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా దానికి పరిష్కార మార్గం చూపాల్సిన బాధ్యత మనపై ఉంది. జాబ్ ఫస్ట్ విధానంతో దేశంలోనే మొదటిసారిగా ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చేవారికి ప్రోత్సాహకాలు అదనంగా ఇస్తామని చెప్పాం. 10 శాతం అదనంగా ఉద్యోగాలు కల్పించే వారికి ప్రోత్సాహకాలు మరింత ఇస్తామని ప్రకటించాం. ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఈ ఎంటర్ ప్రెన్యూర్ డెవలెప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ పార్క్, గ్రీన్ ఎనర్జీ....ఇలా 6 పాలసీలు తసుకొచ్చాం. సూపర్ 6 హామీలులాగే సూపర్ 6 పాలసీలు తీసుకొచ్చాం. ఇవి అమలైతే ఏపీ నెంబర్ వన్ గా అవుతుంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కింద అమరావతిలో హెడ్ క్వార్టర్, 5 జోన్లలో 5 ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంట్లో ఒక వ్యపస్థాపకులు ఉండాలి. రతన్ టాటా స్ఫూర్తితోనే ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ లు ఏర్పాటు చేస్తాం. ఇందులో రైతులను కూడా భాగస్వాములను చేస్తాం.' అని అన్నారు.

### మేనిఫేస్టో హామీల అమలుపై ధైర్యంగా చెప్పండి

'ఎన్నికల మేనిఫేస్టో అమలుపై ధైర్యంగా చెప్పండి. ఇచ్చిన మాట ప్రకారం చెత్తపన్ను రద్దు చేశాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులు కార్పొరేషన్, గౌడలకు మద్యం షాపుల్లో రిజర్వేషన్లు, అర్చకుల జీతాలు రూ.10 వేలకు పెంపు, నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు వేతనం పెంపు, దీపదీప నైవేద్యాలకు రూ.5 వేల నుండి 10 వేలకు పెంచాం. వేద పాఠశాలల్లో చదువుకున్న వారికి నిరుద్యోగ భృతి రూ.3 వేలు కూడా అందిస్తాం. చేనేత వస్త్రాలకు జీఎస్టీ ఎత్తేయాలని కేంద్రాన్ని కోరతాం...కేంద్రం ఇవ్వకుండా రియింబర్స్ చేస్తాం. చేనేత కార్మికుల ఇళ్ల నిర్మాణాలకు అదనంగా రూ.50 వేలు అందిస్తాం. పారదర్శక పాలనలో భాగంగా జీవోలు కూడా ఆన్ లో పెట్టాం. రాజధాని ఒక్కటే ఉంటుంది...అది అమరావతే. విశాఖ ఆర్థిక రాజధానిగా ఉంటుంటి. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. ఓర్వకల్లు, ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తాం. పోలవరానికి రూ.12,517 కోట్లు మంజూరయ్యాయి. ఫేజ్-1ను రెండేళ్లలో పూర్తి చేస్తాం. నదుల అనుసంధానం కూడా మళ్లీ ప్రారంభిస్తాం. 95 శాతం చెరువులు, ప్రాజెక్టులు నీళ్లతో కలకలాడుతున్నాయి. ఎప్పుడూ నిండని రిజర్వాయర్లు నీళ్లతో నిండాయి. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ కోసం రూ.1 లక్ష కోట్లు పెట్టుబడులు పెడుతున్నారు...దీనికి జెన్ కోను కూడా భాగస్వామ్యం చేస్తున్నాం. రైతులకు డ్రిప్ లు అందిస్తున్నాం. పాడి రైతులకు 90 శాతం సబ్సీడీతో షెడ్లు నిర్మిస్తున్నాం. రాజధాని రైతులకు రూ.400 కోట్లు బకాయిలు చెల్లించాం. శాంతిభద్రతల విషయంలోనూ ఉక్కుపాదం మోపుతున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు అందిస్తున్నాం. ఇంటి నిర్మాణానికి రూ.4.30 లక్షలు ఇవ్వడంతో పాటు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం అందిస్తాం. దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తాం. ఆదాయం పెంచి సంక్షేమాన్ని అందిస్తాం. వైసీపీ చేసిన అరాచకం భరించలేక ప్రజలు మనల్ని గెలిపించారు... మనల్ని ప్రజలు గెలిపించారు. మళ్లీ గెలవాలి అంటే ఎన్డీయే చేసే పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపించాలి' అని సీఎం అన్నారు.

# రెడ్‌బుక్ పేరు చెబితే.. జగన్‌కు భయమెందుకు?

(మొదటి పేజీ తరువాయి)
మెలిగే వాళ్లం. మూడోసారి విశాఖకు వచ్చాను. నేను పాదయాత్రలో వాడిన బస్సులోనే విశాఖ పార్టీ కార్యాలయంలో బసచేస్తున్నా. టిడిపి ఆవిర్భవించాక ఆరుసార్లు అధికారాన్ని చేపట్టినప్పటికీ మేం ఎప్పుడూ దుర్వినియోగం చేయలేదు, ప్రజల జీవన స్థితిగతులను మార్చడానికే టిడిపి అధికారాన్ని వినియోగించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్ డిఎ ప్రజాకోర్టులో విజయం సాధించింది, విశాఖ కోర్టులో కూడా మేం విజయం సాధిస్తామన్న నమ్మకం ఉంది. ఇప్పటికీ సాక్షిలో ఎటువంటి మార్పు కనబడటం లేదు, 2014-19, 2019-24లో మాపై అనేక తప్పుడు వార్తలు ప్రచురించారు, అందుకే వైసిపిని ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు, ఇప్పటికైనా ప్రజలకు వాస్తవాలు చెబితే బాగుంటుంది. తప్పుడు వార్తల పరంపర కొనసాగిస్తే ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీలు వారిని వదిలిపెట్టవు. చట్టప్రకారం నోటీసులు ఇచ్చి, కేసులు పెడతాం. తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదు.

**క్యాలండర్ ప్రకారమే సూపర్ 6 పథకాల అమలు!**
సూపర్ సిక్స్ పథకాల అమలుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ పథకాల అమలుకు మావద్ద క్యాలండర్ ఉంది. దాని ప్రకారమే ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నాం. ముందుకు ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి పెన్షన్ సొమ్ము పెంచి ఇస్తున్నాం. అన్నాక్యాంటీన్లు ప్రారంభించాం. నిరుద్యోగులకు మెగా డిఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చాం. విద్యావ్యవస్థను కూడా బలోపేతం చేస్తున్నాం. వివిధ సామాజికవర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం పలు కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నాం. జగన్ మాదిరి కల్లబొల్లి కబుర్లు చెప్పం. గత ఎన్నికల సమయంలో ఆయన చెప్పిన సంపూర్ణ మద్య నిషేధం, సిపిఎస్ రద్దు ఏమయ్యాయి? నోటికొచ్చినట్లు మాట్లాడటం కరెక్టు కాదు.

**మద్యం ఎంఆర్ పి ధరలకు అమ్మాల్సిందే!**
రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మద్యం షాపుల్లో ఎంఆర్ పి ధరలకే మద్యం విక్రయించాల్సిందే. కొత్తగా ప్రారంభించిన ప్రైవేటు మద్యం షాపుల్లో అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న వార్తలపై స్పందిస్తూ షాపులు ప్రారంభించి రెండురోజులే అయింది. పకడ్బందీగా విజిలెన్స్ ఏర్పాటు చేసి, ఎంఆర్ పి అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వంలో అక్రమ మద్యంపై వచ్చిన ఆరోపణలపై విచారణ కొనసాగుతోంది, నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

**విశాఖలో రీజనల్ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు**
ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ లో భాగంగా సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇచ్చేలా యువ ఐఎఎస్ అధికారితో ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఈడిబి)ని ఏర్పాటుచేశాం. దీంతోపాటు రీజనల్ బోర్డులు కూడా ఏర్పాటుచేసి, సులభతరంగా పరిశ్రమలకు అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. విశాఖలో కూడా ఒక రీజనల్ బోర్డు ఏర్పాటుచేస్తాం. దీనిద్వారా నిరుద్యోగ యువతకు లక్షలాది ఉద్యోగాలు లభిస్తాయి. 2029లో ప్రభుత్వం మారిపోతే పరిస్థితి ఏమిటన్న ఆందోళన పెట్టుబడిదారుల్లో ఉండటం సహజమే. జగన్ ప్రభుత్వ హయాంలో చాలా పరిశ్రమలు రాష్ట్రంనుంచి పరారయ్యాయి. అమర్ రాజా బ్యాటరీస్ పై వేధింపులకు పాల్పడ్డారు. దీనివల్ల అంతిమంగా నష్టపోయింది రాష్ట్రప్రజలు. మళ్లీ రాష్ట్రంలో జగన్ అరాచక పాలన రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలదే. త్వరలోనే విశాఖలో టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. మరికొన్ని కంపెనీలతో సంప్రదింపులు కొనసాగుతున్నాయి. కార్యరూపం దాల్చాక వాటిపై క్లారిటీ ఇస్తా. ఇచ్చిన మాట ప్రకారం అయిదేళ్లలో నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం. ఎన్ డిఎ ప్రభుత్వం ఉన్నంత వరకు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగనీయం. దీనిపై ఇప్పటికే ఎంపి, ఎమ్మెల్యేలందరం సమావేశమై క్లారిటీ ఇచ్చాం.

**న్యాయపరమైన చిక్కులు తొలగించి నామినేటెడ్ భర్తీ**
నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. జగన్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అనాలోచిత చర్యలవల్ల పలు కార్పొరేషన్లు కాంప్లిగేటెడ్ గా మారాయి. న్యాయపరమైన చిక్కులను తొలగించి పదవులను భర్తీచేస్తాం. విశాఖతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎంపి, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం లేదన్నది అవాస్తవం. తెలుగుదేశం పార్టీ ఒక పెద్ద కుటుంబం, చిన్నచిన్న సమస్యలు ఉంటే కూర్చుని పరిష్కరించుకుంటాం. బ్లూ మీడియాకు ఉత్సుకత ఎందుకు?

**త్వరలో వాట్సాప్ ద్వారా బర్త్, డెత్ సర్టిఫికెట్లు**
బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీకి గత ప్రభుత్వంలో ఎటువంటి విధివిధానాలు లేవు, నేను ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్టీజిఎస్ శాఖ ద్వారా త్వరలోనే వాట్సాప్ ద్వారా బర్త్, డెత్ తోపాటు క్యాస్ట్, మ్యారేజి వంటి సర్టిఫికెట్లను ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా వాట్సాప్ ద్వారా అందించేలా చర్యలు తీసుకుంటాం. ఉద్యోగుల టిఎ, డిఎ, సరెండర్ వంటివి గత ప్రభుత్వం 8వేల కోట్లు పెండింగ్ లో పెట్టింది, వాటన్నింటినీ ఒకేసారి ఇవ్వడం కష్టం, పద్ధతి ప్రకారం వాటన్నింటినీ అందజేసేలా చర్యలు తీసుకుంటాం.

**రుషికొండపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం**
మాజీ ముఖ్యమంత్రి జగన్ ఒక్కడు ఉండటానికి రుషికొండపై 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎన్ జిటి 200 కోట్లు ఫైన్ వేసింది. ఒక వ్యక్తి బతకడానికి ఇంత సొమ్ము ఖర్చుచేయడం అవసరమా? ఈ డబ్బుతో లక్షలమంది గూడులేని పేదలకు ఇళ్లు లభించేవి. రుషికొండ ప్యాలెస్ ను ఏం చేయాలనే విషయమై ఆలోచించి ఒక సముచితమైన నిర్ణయం తీసుకుంటాం. అప్పటివరకు దానిని జాగ్రత్తగా పరిరక్షించాల్సిఉంది. అందుకోసం ప్యాలెస్ చుట్టూ ఉన్న రెండు రోడ్లలో ఒకటి మూసివేసి ఉంచారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రెండో రహదారిని ప్రారంభించే అంశాన్ని పరిశీలిస్తాం.

**నవంబర్, డిసెంబర్ లో పూర్తిస్థాయి బడ్జెట్!**
నవంబర్, డిసెంబర్ నెలల్లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతాం. విశాఖలో ప్రీహోల్డింగ్ భూములపై పూర్తిస్థాయి నివేదిక వచ్చాక రెవిన్యూ మంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించి గత ప్రభుత్వం ఇచ్చిన 117 జిఓపై పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నెలరోజుల్లో దీనిపై నిర్ణయం తీసుకుంటాం. ఉచిత ఇసుక విధానంలో లోపాలను సరిచేస్తాం. 2019లో ఏధరకు ఇసుక లభించిందో అదే ధరకు ఇసుక లభ్యమయ్యేలా చూస్తాం. యూనివర్సిటీల్లో కొత్త విసిల నియామకానికి సెర్చ్ కమిటీ ఏర్పాటు కావాల్సి ఉంది. విసిల నియామకం పూర్తిచేశాక ఆయా యూనివర్సిటీల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తాం. పాఠశాలల ఆకస్మిక తనిఖీల్లో భాగంగా త్వరలో ఏజన్సీలోని పాఠశాలలను కూడా సందర్శిస్తానని మంత్రి లోకేష్ చెప్పారు.

# ఇకపై అన్ని కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం

(మొదటి పేజీ తరువాయి)
అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. అయితే, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వి రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకుంది. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## నవంబర్ 28 నుంచి
# శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు



(మొదటి పేజీ తరువాయి)
ఖాళీ స్థలం, ఘంటసాల సర్కిల్ , హైస్కూల్ పరిసరాలు, పసుపు మండపం, పూడిరోడ్డు తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అమ్మవారి మూలమూర్తి దర్శనంతో పాటు వాహన సేవలు వీక్షించేలా టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలలో చివరిరోజైన పంచమి తీర్థం నాడు విశేషంగా వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పూడి రోడ్డు, రేణిగుంట, మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా భక్తులు సేదతీరేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, హైస్కూలు, గోశాల(పూడి రోడ్డు) వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరిణిలోకి వెళ్లేందుకు, తిరిగి వెలుపలికి వచ్చేందుకు తగిన విధంగా గేట్లు ఏర్పాటు చేయా లని అధికారులకు ఆదేశించారు. తమిళనాడు భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున తమిళంలో సైన్ బోర్డులు సిద్ధం చేయాలన్నారు. టిటిడి సివిఎస్వో శ్రీధర్ మాట్లాడుతూ, అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భద్రతా పరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకొని పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పంచమి తీర్థం రోజున భక్తులు సేద తీరేందుకు ఏర్పాటు చేసే షెడ్లలో, క్యూలైన్లు, పుష్కరిణి వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా తిరుమల నుంచి పసుపు ఊరేగింపు మార్గాలను ముందే పరిశీలించి ఆ మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో సిఈ సత్యనారాయణ, ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఈ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, డెప్యూటీ ఈవోలు గోవింద రాజన్, గుణ భూషణ్ రెడ్డి , సెల్వం, శివ ప్రసాద్, విజివో సదా లక్ష్మీ, అదనపు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సునీల్ కుమార్, ఈఈలు నరసింహ మూర్తి, మల్లికార్జున ప్రసాద్ , రవిశంకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# పోలీస్ సంక్షేమానికి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)
ఈ నెల 21న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో స్మృతి పరేడ్ నిర్వహిస్తామన్నారు. ఈ నెల 22 నుంచి 31 వరకు విజయవాడలో ఓపెన్ హౌస్ పేరుతో అవగాహన కార్యక్రమాలను, అలాగే ఈ నెల 26, 27 తేదీల్లో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఓపెన్ హౌస్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 24 నుంచి 27 వరకు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు, పోలీస్ సిబ్బందికి, వారి పిల్లలకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామన్నారు. 28న జిల్లా/హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ సిబ్బంది, సాధారణ ప్రజానీకం కోసం మెడికల్ శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. పోలీస్ ప్రమాద మరణాలకు బీమా కవరేజీని రూ.75 లక్షల నుంచి రూ.కోటికి పెంచామన్నారు. సిబ్బంది సహజ మరణం చెందితే రూ.5 లక్షలున్న ఎక్స్‌గ్రేషి యోను రూ.15 లక్షలకు పెంచామని తెలిపారు. రూ.20 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు ఇన్సూరెన్స్ పథకాన్ని ఈ ఏడాది నుంచి పూర్తి స్థాయిలో అమలు చేస్తామని డిజిపి పేర్కొన్నారు. విధులకు వచ్చే స్త్రీ, పురుషులకు అన్ని జిల్లాల ప్రధా న కార్యాలయాల్లో రవాణా వసతి కల్పించేందుకు చర్చలు చేపట్టినట్లు వెల్లడించారు.

# రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలి

(మొదటి పేజీ తరువాయి)
కేటాయించారు. ఐదుగురు మంత్రుల్లో ఇద్దరు కాశ్మీర్ లోయ నుంచి, మరో ముగ్గురు జమ్మూ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జమ్మూకాశ్మీర్ ఉప ముఖ్యమంత్రి సురిందర్ కుమార్ చౌదరికి పబ్లిక్ వర్క్స్ (రోడ్లు మరియు బిల్డింగ్‌లు), పరిశ్రమలు, కామర్స్, మైనింగ్, లేబర్, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శాఖలు దక్కాయి. సకీనా మసూద్ ఇటూకు వైద్యారోగ్యం, విద్య, స్కూల్ ఎడ్యుకేషన్, హయ్యార్ ఎడ్యుకేషన్, సోషల్ వెల్ఫేర్‌లు వచ్చాయి. జావెద్ అహ్మద్ రానా.. జల్‌శక్తి, అటవీ, ఎకోలజీ, పర్యావరణం, గిరిజన వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు దక్కాయి. వ్యవసాయ ఉత్పత్తి, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, సహకార, ఎలక్షన్ మంత్రిగా జావిద్ అహ్మద్ దర్‌కు బాధ్యతలు అందాయి. జమ్మూ ప్రాంతంలోని ఛంబ్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన మంత్రి సతీశ్ శర్మకు ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, రవాణా, సైన్స్ అండ్ టెక్నాలజీ, సమాచార సాంకేతిక, యువజన సర్వీసులు, క్రీడలు, ఏఆర్‌ఐ అండ్ ట్రైనింగ్స్ శాఖలను ఒమర్ కేటాయించారు.

# విశాఖ పార్టీ కార్యాలయానికి పెద్దఎత్తున చేరుకున్న ప్రజలు

**ప్రజాదర్బార్ నిర్వహించి వినతులు స్వీకరించిన మంత్రి లోకేష్**

**విశాఖపట్నం-సూర్య వాస్తవం:** విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసేందుకు శుక్రవారం సాయంత్రం జిల్లా పార్టీ కార్యాలయానికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున చేరుకున్నారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారు.. ప్రజాదర్బార్ లో మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతగొందిలో గిరిజన కుటుంబానికి చెందిన ఐసరం రత్నాలమ్మ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఇటీవల తన భర్త అనారోగ్యానికి గురై మరణించాడని, ముగ్గురు పిల్లల పోషణ భారంగా మారిందని కన్నీటిపర్యంతమయ్యారు. బీఎస్సీ, బీఈడీ చదివిన తనకు ఏదైనా ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మెగా డీఎస్సీలో గిరిజన ప్రాంత అభ్యర్థులకు వంద శాతం రిజర్వేషన్ కల్పించి గిరిజన ప్రాంత నిరుద్యోగ ఉపాధ్యాయులుకు న్యాయం చేయాలని పాడేరుకు చెందిన కిల్లు వెంకట రమేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు. విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలం నడుపూరు శివారులోని మెడిటెక్ ఏఎంటీజడ్ కు 200 మంది రైతుల నుంచి భూములు సేకరించారని, వాటికి పరిహారం చెల్లించడంతో పాటు జోన్ లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎంఏ.సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఖాళీగా ఉన్న ఉర్దూ ఎస్జీటీ పోస్టులను మెగా డీఎస్సీ నోటిఫికేషన్ లో చేర్చాలని ఎస్.ఆలమ్ రాజా, అబ్దుల్ రజాక్ కోరారు. విశాఖలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆటోనగర్ కు కేటాయించిన భూమిని ప్లాట్లుగా విభజించి అర్హులకు కేటాయించాలని స్మార్ట్ విశాఖ ఆటో పార్ట్స్ అండ్ స్క్రాప్ డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2015 నుంచి అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్న వారిని ఏపీ గవర్నమెంట్ జూనియర్ కళాశాల గెస్ట్ అధ్యాపకుల అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

# పార్టీ ప్రక్షాళన పనిలో జగన్

**విజయవాడ-సూర్య వాస్తవం:** వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పార్టీ ప్రక్షాళనలో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వరుసగా నేతలతో సమావేశం అవుతున్న ఆయన మార్పులు చేర్పులు చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో అధ్యక్షులను మార్చిన జగన్ ఇప్పుడు కోఆర్డినేటర్లను మార్చారు. సీనియర్లకు ఆ బాధ్యతలు అప్పగించారు. విజయసాయి రెడ్డికి మళ్లీ ఉత్తరాంధ్ర బాధ్యతలు అప్పగించారు. పార్టీ కీలక నేతలతో జగన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ భేటీకి పార్టీ జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు హాజరయ్యారు. తాడేపల్లిలోని జగన్ నివాసంలో సాగిందీ సమావేశం. బూత్ లెవల్‌లో పార్టీ ప్రక్షాళనకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేడర్‌ను మళ్లీ ఉత్సంగా కార్యక్రమాల్లో పాల్గొనేలా చేసేందుకు ప్రణాళిక రచించారు. ఇప్పటికే మంగళగిరి, రేపల్లె నియోజకవర్గాలపై సమీక్ష నిర్వహించి కొత్త ఇన్‌ఛార్జ్‌లను జగన్ నియమించారు. ఇకపై మిగతా నియోజకవర్గాలపై ఫోకస్ చేయాలని పార్టీ నేతలు కోరారు. దీనికి సంబంధించిన ప్రణాళికను కూడా విడుదల చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలను సెంట్రిక్‌గా చేసుకొని కోఆర్డినేటర్లను జగన్ నియమించారు. కొందరు సీనియర్ లీడర్‌కు రెండు జిల్లాలు మరికొందరికి మూడు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఎంపీ మిథున్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు జిల్లాల బాధ్యతలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అప్పగించారు. ఆళ్ళ అయోధ్య రామిరెడ్డికి మాత్రమే ఒక్క ఉమ్మడి కృష్ణా జిల్లా కోఆర్డినేషన్ ఇచ్చారు. ఉమ్మడి ఈస్ట్, వెస్ట్ గోదావరిని బొత్స సత్యనారాయణకు, ఉమ్మడి విశాఖ, శ్రీకాకుళం జిల్లా బాధ్యతలు విజయసాయిరెడ్డికి, కడప, అనంతపురం, కర్నూలును వైవీ సుబ్బారెడ్డికి అప్పగించారు. ఇప్పటి వరకు వైసీపీ నుంచి బయటకు వెళ్లే వాళ్లనే చూశాం. ఇన్ని నెలల తర్వాత తొలిసారి అధికార పార్టీ నుంచి ఓ నేత వైసీపీలో చేరారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణ వైసీపీలో చేరారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శిసహా అన్ని పదవులకు రాజీనామా చేసి జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. జగన్ మోహన్ రెడ్డి మురళీకృష్ణకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన తర్వాత కేడర్‌లో ఒక్కసారిగా నిస్తేజం ఏర్పడింది. అప్పుడప్పుడు జగన్ బయటకు వస్తున్నప్పటికీ మునుపటి జోష్ కనిపించడం లేదు. మరోవైపు కేసుల్లో ఇరుకున్న వాళ్లు జైలుపాలు అవుతున్నారు. ఇది కూడా పార్టీలో ఓ విధమైన నిరాశకు కారణం అవుతుంది. అందుకే ఇప్పటి వరకు జిల్లా పార్టీని ప్రక్షాళన చేసిన జగన్... ఇప్పుడు నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు. ఇప్పటి వరకు బాధ్యతలు అప్పగించిన నేతలందా ప్రజల్లో ఉండాలని జగన్ సూచించారు. వారి పని తీరుపై ఎప్పటికప్పుడు రిపోర్టులు తీసుకుంటామని అన్నారు. వాటి ఆధారంగానే ఆ నేతల భవిష్యత్ ఆధార పడి ఉంటుందని చెప్పుకొచ్చారు.



# 3 విభాగాలుగా అమరావతి

**అమరావతి-సూర్య వాస్తవం:** అమరావతిలో నిర్మాణ పనులు పునః ప్రారంభించి పరుగులు పెట్టించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అమరావతి నిర్మాణానికి సంబంధించిన ఏడు అంశాలకు అథారిటీ ఆమోదం తెలిపింది. నిర్మాణాలు పునః ప్రారంభించిన తర్వాత అన్నింటికీ ఓ కాలపరిమితితో ముందుకెళ్లాలని నిర్ణయించారు. సీఆర్డీఏ చట్టం 2014 ప్రకారం అథారిటీ అకౌంట్స్‌ను ఏటా జులై 31లోగా అకౌంటెంట్ జనరల్‌కు ఇవ్వాలి. 2014 నుంచి 2017 సంబంధించిన రిపోర్ట్‌లను 2018లోనే ఏజీకి సమర్పించారు. 2017-18 నుంచి ఆడిటింగ్ జరగలేదు. 2017-18, 2018-19, 2019-20, 2020-21 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఆడిట్ రిపోర్ట్ ఏజీ ఇవ్వాలని తీర్మానం చేశారు. అమరావతి నిర్మాణంలో భాగంగా చేపట్టే నిర్మాణాలకు సామాజిక, పర్యావరణ అనుమతులు అవసరం అవుతాయి. కేంద్ర,రాష్ట్ర, స్థానిక సంస్థల నుంచి అనుమతులు తీసుకోవాలి. ప్రపంచ బ్యాంకు,ఆసియా అభివృద్ధి బ్యాంకు నిధులు వస్తున్నందన ప్రతి విషయంలో జాగ్రత్త తీసుకోవాల్సి ఉంటుంది. ఈ అనుమతులు త్వరగా వచ్చేందుకు ప్రత్యేకంగా ఎన్విరాన్ మెంటల్ అండ్ సోషల్ మేనేజ్ మెంట్ యూనిట్ ఏర్పాటు చేయాలని డిసైడ్ అయింది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆలిండియా సర్వీస్ అధికారుల భవనాల పాత టెండర్ రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని నిర్ణయించింది. 524.70 కోట్లు ఖర్చు చేస్తే పెండింగ్ పనులు పూర్తి అవుతాయని తెలిపింది. ఈ భవనాల నిర్మాణాన్ని సీడ్ యాక్సిస్ రోడ్డు, ఈ3- ఔ11, ఈ3-ఔ12 జంక్షన్ సమీపంలో 2017లో ప్రారంభించారు. అప్పట్లో ఎన్ సీ సీ సంస్థ ఈ కాంట్రాక్ట్ దక్కించుకుంది. 15.65 ఎకరాల విస్తీర్ణంలో స్టిల్ట్ ప్లస్ 12 అంతస్తులతో మొత్తం 18 టవర్లలో 432 ఫ్లాట్ల నిర్మాణం 444 కోట్లతో ప్రారంభించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్ పనులు, ఇంటీరియర్స్, ఎలక్ట్రికల్, మెకానికల్, హెచ్విఏసీ, ఎంఈపిఎఫ్, ఐసీటీ వర్క్స్ పెండింగ్‌లో ఉన్నాయి. డిజైన్, బిల్డ్, ఐటెమ్ రేట్ కాంట్రాక్ట్ సిస్టమ్‌పై టెండర్లు పలువనున్నారు. రెండు మూడు రోజుల్లో టెండర్ పిలిచి 20 రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటారు.సీడ్ యాక్సిస్ రోడ్,ఈ3-ఔ11 జంక్షన్ వద్ద సీఆర్డీఏ ప్రాజెక్ట్ ఆఫీస్ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. మొత్తం 3.62 ఎకరాల విస్తీర్ణంలో జీ ప్లస్ 7 భవనాన్ని 2 లక్షల 42వేల 481చదరపు అడుగుల విస్తీర్ణంలో పనులు స్టార్ట్ చేశారు. అదనంగా పార్కింగ్,ల్యాండ్ స్కేపింగ్ 2.51 ఎకరాల విస్తీర్ణం ఉంది. ఇప్పటికి 61.48 కోట్లు ఖర్చు పెట్టారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ సిస్టమ్స్, ఇతర వర్క్స్ బ్యాలెన్స్ ఉన్నాయి. వాటిని పూర్తి చేసేందుకు 160 కోట్లు పెట్టాలి. దీనికి టెండర్లు పిలిస్తే నాలుగు కంపెనీలు పోటీ పడ్డాయి. పోటీలో ఒ1గా నిలిచిన హైదరాబాద్‌కు చెందిన కేపీసీ ప్రాజెక్ట్స్‌కు పనుల అప్పగించబోతున్నారు. నాలుగైదు రోజుల్లో పనులు స్టార్ట్ అవుతాయిఅమరావతి నిర్మాణంలో 3 కీలక విభాగాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఒకటి అమరాతి ప్రభుత్వ సముదాయం, రెండోది ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మౌలిక సదుపాయాలు, మూడోది ట్రంక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్. మొత్తం రెండు దశల్లో అభివృద్ధి పనుల పూర్తికి అంచనాలు సిద్ధం చేశారు. మొత్తం 15 వేల కోట్లు ప్రపంచ బ్యాంక్, ఆసియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ నుంచి తీసుకుంటారు. ట్రంక్ ఇన్ ఫ్రా పనుల కోసం డీపీఆర్ తయారీకి కన్సల్టెంట్ నియమించనున్నారు. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులన్నీ అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏడీసి)చూస్తోంది. ఇందులో కేపిటల్ సిటీలో 34 రోడ్లు, మురికినీటి కాలువలు, నీటిసరఫరా నెట్ వర్క్‌లు ఉన్నారు. వీటితోపాటు పవర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, వరద నివారణ పనులు, పాలవాగు, కొండవీటి వాగు, గ్రావిటీ కెనాల్, శాఖమూరు, నీరుకొండ,కృష్ణయ్యపాలెం రిజర్వాయర్‌ల విస్తరణ కూడా దీని కిందికే వస్తుంది. ఐదేళ్లగా అమరావతి పనులు నిలిచిపోవడంతో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు టెక్నికల్ స్టడీ చేస్తారు. దీని టెండర్లను ఆర్వీ అసోసియేట్స్ సంస్థ ఎల్ వన్‌గా నిలిచి టెండర్ దక్కించుకుంది. వివిధ పనుల ప్రస్తుత పరిస్థితి, పెండింగ్ పనుల ఖర్చులను అంచనా వేస్తుందీ సంస్థ. వరద పనులు కోసం టెండర్ డాక్యుమెంట్‌ల రూపకల్పన వంటి అంశాలతో డీపీఆర్ సిద్ధం చేయనుంది. 2015 వరకూ అందుబాటులో ఉన్న వర్షపాతం డేటా ఆధారంగా అమరావతిలో వరద నివారణ పనుల కోసం బ్లూ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. 2015 నుంచి 2024 వరకూ ఉన్న వర్షపాతం డేటాతో అప్ డేట్ చేయాల్సి ఉంది. వైకుంఠపురం వద్ద 5650 క్యూసెక్కుల నీటిని పంప్ చేసేలా పంపింగ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలి. రెండో దశ డీపీఆర్ తయారీకి సలహాదారును నియమించేందుకు సీఆర్డీ అథారిటీ ఓకే చెప్పింది.



# దళిత ఉద్యోగులకు అండగా పార్లమెంటరీ కమిటీ

**- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**
**- ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించిన జాతీయ ఎస్సీ. ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు**




**చిత్తూరు– సూర్య వాస్తవం :** దేశవ్యాప్తంగా ఉన్న దళిత ఉద్యోగుల సమస్యలను జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సత్వరం పరిష్కరిస్తుందని.., వారికి అండగా నిలుస్తుందనిఆ కమిటీ సభ్యులు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.ప్రభుత్వ సంస్థలు రూల్ ఆఫ్ రిజర్వేషన్ను తప్పనిసరిగా అమలు చేయాల్సిందేనని ఆయన సూచించారు.కేరళ రాష్ట్రంలోని మున్నార్, కొచ్చి వేదికగా గత మూడు రోజులుగా దళిత ఉద్యోగుల సమస్యలను పరిష్కారి ంచేందుకు.., జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు సమావేశాలను నిర్వహించారు.

తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.. జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ సభ్యుని హెూదాలో ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఆయనతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన 39 మంది పార్లమెంటు సభ్యులు కూడా పాల్గొన్నారు.ఉన్నత ఆశయంతో.., జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ చైర్మన్ సారథ్యంలో నిర్వహించిన ఈ సమావేశాలకుజాతీయ సంస్థలైన ఎస్బిఐ, ఐ ఓ సి ఎల్, బి పి సి ఎల్, ఓ ఎన్ జి సి, సి ఓ ఐ ఆర్, ఎం ఎం టి సి, ఎన్ ఎల్ సి, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీలలో పనిచేసే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించారు. భారత రాజ్యాంగానికి అనుగుణంగా వారు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించుకునేందుకు కావలసిన వాతావరణాన్ని ప్రభుత్వ సంస్థలు కల్పిస్తున్నాయా? లేదా? అన్న అంశాలపై చర్చించారు.

అనంతరం జాతీయ ఎస్సీ. ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఉద్యోగులతో ముఖాముఖి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉద్యోగుల నుంచి వినుతులను స్వీకరించారు. న్యాయం చేయాలంటూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు చేసినవిజ్ఞప్తిని ఆయన మన్నించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ బాసటగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులంతా సద్వినియోగం చేసుకునేందుకు సహకరిస్తుందని తెలియజేశారు. దళిత ఉద్యోగులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు కృషి చేస్తారని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా..
# ఎస్సీ వసతి గృహాలు మారదా ?

**- ప్రభుత్వాన్ని అధికారులను సూటిగా ప్రశ్నించిన దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ .నాగరాజు**



**చిత్తూరు– సూర్య వాస్తవం :**జిల్లా కేంద్రమైన చిత్తూరు సాంఘిక సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులకు సరైన వసతులు కరువడంతో చలికి వణుకుతూ ఎండకు ఎండుతూ సరైన పరిశుభ్రత లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మారుమూల ప్రాంతంలో అయితే కాదు జిల్లా కేంద్రానికి కోత వేటు దూరంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిగ్రీ హాస్టల్ దుస్థితి డిగ్రీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విద్యనభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 112 మంది హాస్టల్లో ఉంటున్నారు మీరు ఉంటున్న హాస్టల్ పూర్తిగా పాడైపోయింది. కనీసం కిటికీలు అద్దాలు లేవు పగిలిపోయిన కిటికీలు వాటికి అడ్డంగా వస్త్రాలు కట్టుకొని విద్యార్థులు చలికి వణుకుతున్నారు ఇటీవల కురుస్తున్న వర్షాలకు గాలి, వానకు నిద్రిస్తున్న ప్రాంతం వరకు సల్లు కొడుతునం దున రాత్రుల్లో నిద్ర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన దుప్పట్లు చాపలు కరువై కటిక నేలపైనే నిద్రిస్తున్న విద్యార్థులను చూస్తే హృదయాన కారకంగా ఉంది దీనిపైన స్పందించాల్సిన అధికారులు కనీసం హాస్టల్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు తప్పడం లేదు ఇదిలా ఉండగా సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ హాస్టల్కు ఒక వార్డెన్ ఒక వాచ్మెన్ మాత్రమే ఉన్నారు వంట చేసేందుకు ఎవ్వరూ లేరు స్థానికంగా ఉండే వార్డెన్ తన సొంత డబ్బులతో ఒక వ్యక్తిని పార్ట్ టైం గా తీసుకొని వంట వార్పు చేయిస్తూ పరిశుభ్రత పనులు చేయిస్తున్నారు. ఒకే వ్యక్తి ఇన్ని పనులు చేయలేకపోవడంతో హాస్టల్లో మరుగుదొడ్లు స్నానం రూమ్ లు దుర్గంధం వెదజల్లు తున్నాయి. ఇదిలా ఉండగా విద్యార్థులకు గతంలో ఇచ్చిన మెనూ ఏమాత్రం పెంచకపోవడంతో సరైన భోజన వసతులు కూడా లేవని విద్యార్థులు వాపోతున్నారు. ఒక విద్యార్థికి రోజుకు 53 రూపాయలు మాత్రమే మెనూ ఛార్జీలు కింద చెల్లిస్తున్నారు. మాత్రమే ప్రభుత్వం భరిస్తుంది దీంతో విద్యార్థులు సరైన భోజనం లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. అలాగే ఈ బిల్లులు కూడా గత ఏప్రిల్ నెల నుండి చెల్లించక పోవడంతో కూరగాయలు సరుకులు సరిగా అందడం లేదని తెలుస్తోంది .దీనిపైన అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

## సఫాయి కర్మచారిలకు
# కనీస వేతనాలు చెల్లించేలా చర్యలు చేపట్టండి

**- సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్**
**- జిల్లా కలెక్టర్**



**చిత్తూరు– సూర్య వాస్తవం :**సఫాయి కర్మచారి లకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు వేతనాలు అందించాలని సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశన్ తెలిపారు.శు క్రవారం జిల్లా సచివాలయం లో ని సమావేశపు మందిరంలో సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్ పి మణికంఠ చందోలు తో కలసి జిల్లా లో సఫాయి కర్మచారులు ఎదుర్కొంటున్న సమస్యల పై అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు, మున్సిపల్ కమిషనర్ల తో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సఫాయి కర్మచారి చైర్మన్ ఎం. వెంకటేశన్ మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్, ఎస్ పి తో కలసి జిల్లాలోని పారిశుధ్య కార్మికుల సంక్షేమం పై సమీక్ష నిర్వహించడంజరిగిందన్నారు. జిల్లాలో పారిశుధ్య కార్మికుల కు ఏజెన్సీ ల ద్వారా కాకుండా నేరుగా జీత భత్యాలు చెల్లించడం జరుగుతుందని ఇది శుభ పరిణామం అని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లాలోని మునిసిపాలిటీ లకు సంబంధించిన పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సమీక్షలో భాగంగా చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు విధులు నిర్వర్తిస్తున్న కార్మికులకు జీతభత్యాలు చెల్లింపులలో వ్యత్యాసం ఉన్నదని, ప్రభుత్వ నిబంధనల మేరకు కనీస వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి స్కీం పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, బ్యాంకు ల ద్వారా రూ.2 లక్షల వరకు ఎటువంటి పూచీకత్తు లేకుండా రుణాలు అందించేలా లీడ్ బ్యాంక్ మేనేజర్ కు ఆదేశాలు జారీ చేయలని జిల్లా యంత్రాంగానికి తెలిపామన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశం లో సఫాయి కర్మచారిలకు సంబంధించి అంశాలను చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సమీక్ష లో భాగంగగా పారిశుధ్య కార్మికులకు అందిస్తున్న ఆరోగ్య భద్రత, జీత భత్యాలు, పి ఎఫ్, ఇన్సూ రెన్స్ సౌకర్యం అంశాలను చర్చించడం జరిగిందని తెలిపారు.

జిల్లాలో గత నెలలో ఎస్ సి, ఎస్ టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగిందని, వీటికి సంబంధించిన అంశాల ను చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు.

ఈ సమీక్షలో చిత్తూరు జిల్లా ప్రధాన ఆస్పత్రిలో సఫాయి కర్మచారులు గా పనిచేస్తున్న నియమ నిబంధనల మేరకు వారికి పారిశుధ్య కార్మికులకు వేతనాలు అందించడం లేదని, ఆస్పత్రిలో సరైన వైద్య సేవలు అందివ్వడం లేదని, జూనియర్ డాక్టర్లు సేవలందించే విషయాన్ని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం తరఫున అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. జీత భత్యాలు అందుతున్న తీరు ను, కాంట్రాక్ట్ ఏజెన్సీ ల వివరాలను పరిశీలించారు. ఈ. ఎస్. ఐ. ద్వారా అందుతున్న వైద్య సదుపాయాలు, పి ఎఫ్ సౌకర్యాలను సక్రమంగా అమలు చేస్తున్నారా అని ఆరా తీశారు. చిత్తూరు జిల్లా లో ఈ.ఎస్.ఐ. హాస్పిటల్ చేయాలని అప్ కాస్ ద్వారా మునిసి పాలిటీల లో విధులు నిర్వహిస్తున్న సఫాయి కర్మచారిలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, ప్రతి నెలా రెగ్యులర్ జీతాలు అంద జేయాలని యూనిఫారం, చెప్పులు అందించాలని ప్రతి మూడు నెలలు కు ఒకసారి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని మరియు ఈ కమిషన్ కు సంబందించిన అంశాలను పలువురు చైర్మన్ దృష్టి కి తీసుకుని రాగా కలెక్టర్ స్థాయిలో పరిష్కారం అయ్యే అంశాలను పరిశీలిస్తామని చైర్మన్ తెలిపారు.

సమీక్షలో బాగంగా పనిచేసే ప్రదేశాలలో మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటు న్నారని పలువురు సభ దృష్టికి తీసుకొని....

జిల్లా కలెక్టర్ స్పందిస్తూ

మహిళల సమస్య లను పరిష్కరించేందుకు మహిళల అధికారులతో కమిటీ ఏర్పాటు చేయడమై నదని ఈ అంశాన్ని అందరికీ తెలిసేలా నోటీస్ బోర్డ్ నందు ప్రదర్శించాలని, ఈ విషయంపై అవగాహన పెంచాలని చైర్మన్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విధ్యాధరి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రాజ్యలక్ష్మి,డి ఎం %ు% హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రభావతి, హౌసింగ్ పీడీ పద్మనాభం, ఎల్డీఎం హరీష్, ఆర్డీఓ లు శ్రీనివాసరావు శ్రీనివాసులు వెంకట్ రెడ్డి, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, సంఘ నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# బీసీ నాయకులతో నూతన పథకాలపై సమీక్ష



**బంగారుపాళ్యం– సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా కలెక్టర్ బిసి కార్పొరేషన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చిత్తూరు బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో బిసి సాధికార సమితి కన్వీనర్లతో బిసికుల సంఘ నాయకులతో బిసిల అభ్యున్నతికి –నూతన పథకాలపై సమీక్ష సమావేశం చిత్తూరు కలెక్టరేట్ బిసి కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించడమైనది. ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లాలో వుండే సుమారు 20 కులసంఘ నాయకులు వారివారి కులవృత్తులుకు సంబంధించిన అభివృద్ధి పథకాలను వినతిపత్రాల ద్వారా వివరించారు. బీసీ కార్పొరేషన్ ఈ.డి. అన్ని బిసికులాల విజ్ఞప్తి లను కూలంకుషంగా పరిశీ లించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుస్సా నాగరాజ గౌడ్ బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీదేవి ని సన్మానించి కల్లుగీత కార్మికులు కు ఈడిగ సంఘాలకు సంబందించిన అభివృద్ధి పథకాలకు వినతిపత్రం సమర్పించిడమైనది. ఈకార్యక్రమంలో ఈడిగ బిసిసాదికార సమితి సభ్యులు రెడ్డెప్పగౌడ్, జిల్లా ఈడిగ యువసేన ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్ పి



**చిత్తూరు– సూర్య వాస్తవం :** జిల్లాలో ఒక రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం చిత్తూరు లోని ఆర్ అండ్ బి అతిథి గృహానికి విచ్చేసిన సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశన్ కు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జేసి జి.విద్యాధరి, ఎస్పి మణికంఠ చందోలు లు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రాజ్యలక్ష్మి, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ సంఘ నాయకులు స్వాగతం పలికగా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన ఆసుపత్రిని పరిశీలించిన సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్



**చిత్తూరు– సూర్య వాస్తవం :**సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశన్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా ప్రధాన ఆసుపత్రిని పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చే వేతనాలు, సదుపాయాలు సంబంధింత అంశాలపై పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డా.ప్రభావతి, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర మోటార్ సైకిల్ దొంగల అరెస్ట్

**- 12 లక్షల విలువ గలిగిన మోటార్ సైకిళ్ళు స్వాధీనం**



**శాంతిపురం – సూర్య వాస్తవం :** మండల పరిధిలోని రాళ్ళబుదుగురు పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగలను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. రాళ్ళబుదుగురు ఎస్సై ఐ నరేష్ కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి ఇటీవల కుప్పం నియోజకవర్గ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాలు ఎక్కువ అవ్వడంతో కుప్పం డివిజన్ డిఎస్పి పార్థసారథి ఆదేశాల మేరకు కుప్పం రూరల్ ఇన్స్పెక్టర్ జె మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో గుడిపల్లి రాళ్లబుదుగురు పోలీసుల నేతృత్వంలో నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గురువారం రాళ్ళబుదుగురు పోలీస్ స్టేషన్ పరిధిలోని సాతు వద్ద పోలీసులు నాకబంది నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు మూడు ద్విచక్ర వాహనాలలో వస్తు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు వారిని పోలీసులు పట్టుకొని వారి శైలిలో ప్రశ్నించగా గతంలో కుప్పంలోని అపోలో మెడికల్ దుకాణం వద్ద ఉంచిన హెూండా డియో మోటార్ సైకిల్ తామే దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు అంతేకాకుండా ప్రస్తుతం దొంగిలించి తీసుకొస్తున్న వాహనాలు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు నిందితుల వివరాలను మీడియాకు వెల్లడించారు ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తూ పట్టుబడిన అంతరాష్ట్ర మోటార్ సైకిల్ దొంగల వివరాలు ఇలా ఉన్నాయి రాళ్ళబుదుగురు పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిపురం మండలం, కడపల్లి పంచాయతీ కదిరి ఓబనపల్లి(శివపురం) గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ లేట్ వెంకటేష్ కుమారుడు వి. మధు (20), అదే గ్రామానికి చెందిన ఎస్ నవీన్ కుమార్(20) ఎల్ సందీప్(20) అనే ముగ్గురు ఈ దొంగతనాలు చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. కాగా వీరి నుంచి సుమారు 12 లక్షల రూపాయలు విలువ చేసే వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు ముద్దాయిల నుంచి స్వాధీనం చేసుకున్న వాహనాలలో హెూండా డియో స్కూటీలు 7,హీరో స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ 1,హెూండా యాక్టివా స్కూటీ 1,యమహా ఆర్ఎక్స్ 100 మోటార్ సైకిల్ 1,పల్సర్ మోటార్ సైకిల్ 1,హెూండా షైన్ మోటార్ సైకిల్ 1,స్వాధీనం చేసుకున్నట్టు వారు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఈ కేసును ఛేదించినందుకు కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జే మల్లేష్ యాదవ్ ను రాళ్ళబుదుగురు గుడిపల్లి ఎస్సైలను పోలీసు సిబ్బందిని అభినందించారు.

# గ్రామాల అభివృద్ధి బాటలో కూటమి ప్రభుత్వం

**- సొరకాయల పేట గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం**



**పామిడి రూరల్ -సూర్య వాస్తవం:** పామిడి మండలం లోని సొరకాయలపేట గ్రామంలో రూ.5 లక్షలు మరియు కండ్లపల్లి సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 15 లక్షలు గ్రామం లోని అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసారని వాటిని సక్రమంగా వాడుకుని సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల నిర్మాణాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి తోడ్పాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోష్ణ ఈఓఆర్డి, మండల కన్వీనర్ ముసలిరెడ్డి, సొరకాయలపేట సర్పంచ్ నాగేశ్వరరెడ్డి ,వీరారెడ్డి పంచాయతీ సెక్రటరీ, గ్రామ టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్డీవోను కలిసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**పామిడి-సూర్య వాస్తవం:** శుక్రవారం ఉదయం గుంతకల్ ఆర్డీవో కార్యాలయం నందు నూతన ఆర్డీవో శ్రీనివాస్ ని గుంతకల్ రెవెన్యూ సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ...గుంతకల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో గల ఎస్సీ ఎస్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తమ పరిధిలో ఉన్న ఎస్సీ ఎస్టీపై దాడులు అరికట్టే దిశగా అట్రాసిటీ కేసులుకు త్వరగా న్యాయం చేయాలని జరుగుతున్న దాడులు నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని రెవెన్యూ పరిధిలో గల మండలాలలో ఎస్సీ ఎస్టీ భూ సమస్యలును పరిష్కరించాలని అంటరానితనం వివక్ష రూపుమాపాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో గుంతకల్ రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెద్ద కౌకుంట్ల కు చెందిన చకరి రవి, గజరాంపల్లికి చెందిన సాకే గోవిందు,గుంతకల్లుకు చెందిన డాక్టర్ ఎస్ హరిప్రసాద్ యాదవ్,పందికుంటకు చెందిన కావలిమల్లికార్జునలతో పాటు ఆంధ్ర ప్రదేశ్ ఎరుకల ప్రజా సమితి జిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం




**గుమ్మగట్ట -సూర్య వాస్తవం:** గుమ్మగట్ట మండలం, భూప సముద్రం గ్రామంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం జడ్పీ హైస్కూల్లో ఎంతో ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, మానవహారం, గేమ్స్, బహుమతుల ప్రధానము, పిపి టి. ప్రెజెంటేషన్ ద్వారా బాలికలకు సంబందించిన వీడియోలు చూపించడం జరిగినది.. అలాగే విద్య యొక్క ప్రాధాన్యత, లక్ష్యం, బాలికల పట్ల సమాజంలో జరుగుతున్న దాడులు, చిన్న వయసులో జరిగే పెళ్లిళ్ళ వలన జరిగే నష్టాలు లాంటి అంశాలపై తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ డి టి ఎడ్యుకేషన్ డైరెక్టర్ మోహన మురళి సార్, రీజినల్ డైరెక్టర్ కృష్ణవేణి మేడం, ఏటీఎల్ పుల్లారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందారావ్ సార్, గుమ్మగట్ట ఎస్ఐ ఈశ్వరయ్య, గ్రామ పోలీస్ లక్ష్మి ఆర్ డి టి .సి ఓ శ్రీధర్, తిప్పన్న, ఓబులేసు, సి బి టి, బాలికలు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ కొల్లారమ్మ అమ్మవారి దేవస్థానం నిర్మాణానికి విరాళం

**- వైసీపీ కన్వీనర్ ఎం వన్నూరు స్వామి విరాళంగా11,100 రూపాయలు అందజేశారు**

**గుమ్మగట్ట -సూర్య వాస్తవం:** గుమ్మగట్ట మండల పరిధిలోని బెలోడు గ్రామములో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కొల్లారమ్మ అమ్మవారి దేవస్థానం నిర్మాణం కొరకుడి.హిరెహల్ మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి తన వంతు విరాళంగా రూ.11,100లు గ్రామ పెద్దలకు విరాళంగా అందజేశారు. మండల పరిధిలోని విగ్రహాలకు, దేవాలయాల కొరకు సహాయ సహకారాలు అందిస్తూ నిత్యం ప్రజా సేవలో భాగస్వామ్య అవుతూ ప్రజల నుండి మన్నపాలు అందుకుంటున్న మండల వైసిపి కన్వీనర్ శ్రీ ఎం. వన్నురస్వామి ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అమ్మవారి కృపకటాక్షాలు ఆశీర్వాదంతో మీరు మీ కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, బెలోడు రామాంజినేయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కరెంటు ట్రూ అప్ చార్జీలు వినియోగదారులపై మోపొద్దు

**-పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ పోస్టు భర్తీ చేయాలి**
**- సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల శిక్షణ కేంద్రాన్ని కడప నుంచి తరలించొద్దు**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**అనంతపురం-సూర్య వాస్తవం:** ముఖ్య మంత్రి మాటలకు, చేతలకు పొంతన లేదు.టిడిపి కూటమి అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచం.ఇంకా తగ్గిస్తాం అని,వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే జీవో 22 ను రద్దు చేస్తామని ఎన్నికల సందర్భంగా టిడిపి కూటమి హామీ ఇచ్చిందనీ అధికారంలోకి వచ్చి 4 నెలలు దాటినా జీవో 22 ను రద్దు చేయలేదు.ట్రూ అప్ చార్జీల పేరుతో 2022-23కు రు 8114 కోట్లు,2023-24కు రు 11826 కోట్లు అదనపు భారం విద్యుత్ వినియోగదారుల మీద వేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందనీ అధికారం లోకి వస్తే 20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిందనీ 4 నెలలు దాటినా 20 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ పోస్ట్ 4 నెలలుగా ఖాళీగా వుంది.అందువల్ల నోటిఫికేషన్లు, షెడ్యూల్లు విడుదల కావడం లేదు.వాయిదా పడ్డ గ్రూప్1,2 పరీక్షల నోటిఫికేషన్లు రాలేదు.21 రకాల పరీక్షలు పెండింగ్ లో ఉన్నాయి.లక్షలాది మంది నిరుద్యోగ యువత వేల రూపాయలు ఖర్చు పెట్టి శిక్షణ తీసుకుంటూ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారు.రాయలసీమను రతనాల సీమ చేస్తానని చంద్ర బాబు చెప్పడం హాస్యాస్పదం.2023 డిసెంబర్ 4 న కేంద్ర ప్రభుత్వం కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడకు సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని మంజూరు చేయగా చంద్ర బాబు ప్రభుత్వ 2024 సెప్టెంబర్ 24 న జీవో 56 ద్వారా దీనిని అమరావతికి తరలించింది.ఇది దుర్మార్గమైన చర్యయని అయన తెలియజేశారు.

**డిమాండ్లు :**

1.ట్రూ అప్ చార్జీల భారం విద్యుత్ వినియోగదారుల మీద మోపవద్దు.
2.వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే జీవో 22 ను రద్దు చేయాలి.
3.పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ పోస్టును వెంటనే భర్తీ చేసి నోటిఫికేషన్లు విడుదల చేయాలి.
4.జీవో 56 ను రద్దు చేసి ఏం. ఏస్ . ఏం. ఈ.సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడలోనే కొనసాగించాలనీ డిమాండ్ చేశారు.

# పాలకులకు మద్యంపై ఉన్న శ్రద్ధ సాగు నీటిపై లేదు

**-సీపీఎం సీనియర్ నాయకులు ఓబులు**



**నార్పల -సూర్య వాస్తవం:** పాలకులకు మద్యం మీద ఉన్న శ్రద్ధ సాగునీటిపై లేదని సిపిఎం సీనియర్ నాయకులు ఓబులు ఎద్దేవా చేశారు. తుంగభద్ర ప్రాజెక్టు లో నీరు పొంగిపొర్లుతున్న హెచ్ఎల్సీ నీటితో సుబ్బరాయ సాగర్ నింపలేని దౌర్భాగ్య స్థితిలో పాలకులు అధికారులు ఉన్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ విమర్శించారు. శుక్రవారం మధ్యాహ్నం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర నార్పల మండలమైన నడిమిదొడ్డి, కేసేపల్లి గ్రామాల మీదుగా మండల కేంద్రమైన నార్పలకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక గాంధీ సర్కిల్లో బహిరంగ సభ నిర్వహించారు. సీనియర్ నాయకులు ఓబులు, సి పి ఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి వి .రాంభూపాల్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇష్టం వచ్చిన విధంగా హామీలు గుప్పించే ప్రజా ప్రతినిధులు అధికారంలోకి రాగానే వాటిని విస్మరిస్తున్నారన్నారు. రైతులు సాగునీరు లేక సాగు చేసిన పంటలు ఎండిపోతున్న పట్టించుకునేనాధుడే కరువ య్యాడన్నారు. పాలకులకు మద్యం మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని అన్ని రకాల బ్రాండ్లు సరసమైన ధరలకే అందజేస్తామని చెప్పే పాలకులు అన్ని కాలువలను మరమ్మత్తులు చేసి సాగునీరు ఇస్తామని చెప్పడం లేదన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో రైతుల పక్షాన గత నాలుగు రోజులుగా జిల్లా వ్యాప్తంగా సిపిఎం బస్సు యాత్ర నిర్వహిస్తోందని ఈ నెల 21వ తేదీన జరిగే కలెక్టరేట్ వద్ద మహా ధర్నా కార్యక్రమానికి రైతులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హెచ్ఎల్సీ నీటి వల్ల నార్పల మండలంలో లోకలేషన్ చెరువు దుగుమర్రి చెరువును నింపి కూతలేరు వంకకు నీరు వదిలితే పరిసర ప్రాంత బోర్లు భూగర్భ జలాలు పెరుగు తయన్నారు. ఆ దిశగా ప్రజాప్రతినిధులు ప్రయత్నం చేయాలన్నారు. అదేవిధంగా దినదినాభివృద్ధి చెందుతున్న నార్పలలో తాగునీటికి తీవ్ర ఇబ్బందికరంగా మారిందని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యవర్గ సభ్యులు ఓ.నల్లప్ప, బాల రంగయ్య, జిల్లా కమిటి సభ్యులు చంద్రశేఖర రెడ్డి, కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా నాయకులు రాజా రామిరెడ్డి, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, పుల్లన్న,నాగరాజు, సిపిఎం మండల నాయకులు ప్రభాకర్, రామాంజనేయులు, ఎర్నాగప్ప నాగన్న, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

**- మహర్షి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాపు అభిమానులు**



**రాయదుర్గం- సూర్య వాస్తవం :** రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి డి హీరేహాళ్ మండల పరిధిలోని హెచ్ సిద్దాపురం గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహర్షి వేడుకలకు కాపు రామచంద్రారెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హెచ్ సిద్దాపురం గ్రామంలోని వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించుకుని, వాల్మీకి కులస్తులతో కలిసి ఆయన జయంతి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ...గత 60 సంవత్సరాల నుండి వాల్మీకులు ఎస్టీ జాబితాలో చేర్చు కోవడానికి అహర్నిశలు శ్రమ పడుతున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలోనే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుడానికి నా వంతు కృషి చేశానన్నారు. రాబోయే రోజుల్లో వాల్మీకులకు నేను అండగా ఉండి, ప్రభుత్వ పెద్దలతో నా వంతు సహాయంగా నేను కృషిచేసి వాల్మీకులకు అండగా నిలబడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దాపురం వన్నూరు స్వామి, రాళ్ల తిమ్మారెడ్డి, రవి, వసగుడం మంజునాథ్, వాల్మీకి కులస్తులు, కాపు రామచంద్రారెడ్డి అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్ సీనియారిటీ లిస్ట్‌లను విడుదల చేయాలి

**-ఎస్టీయూ**



**అనంతపురం -సూర్య వాస్తవం:** అనంతపురము జిల్లా ఎస్టియు సంఘం పక్షాన కలిసి మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియారిటీ, జిల్లా పరిషత్, ప్రభుత్వ యాజమాన్యంలోని ఉపాధ్యాయుల రెగ్యు లరైజేషన్,సీనియారిటీ లను అన్ని డిఎస్సిల వారికి తయారు చేసి ఉపాధ్యాయులకు ఇవ్వాలని శుక్రవారం నాడు ఆర్జెడి శామ్యూల్ నీ మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ జి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్ బుక్ ఫోటో స్టోరీపై స్పందించిన ఎమ్మెల్యే

**- మండోజీ బాబా ఖాన్ ఫేస్ బుక్ ఫోటో స్టోరీపై స్పందించిన ఎమ్మెల్యే దగ్గుబాటి**
**- అనంతపురం నగర వాసులు తరపున ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన బాబా ఖాన్**





**అనంతపురం -సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో గల చెందిన టవర్స్ ఎదురుగా ఎక్కడిక్కడ చెత్తాచెదారం పేరుకుపోయిందంటూ అనంతపురం నగరానికి చెందిన మండోజీ బాబా ఖాన్ తన ఫేస్ బుక్ లో అక్టోబర్ 17వ తేదీ నేను పెట్టిన ఫొటో స్టోరీపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తక్షణం స్పందించారు. పోస్ట్ పెట్టిన కేవలం 12 గంటల వ్యవధిలోనే పారిశు ధ్య కార్మికులు పంపి, సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా బాబా ఖాన్ తన ఫేస్బుక్ పోస్ట్ పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి అనంతపురం నగర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో మీలాంటి చురుకైన ప్రజా ప్రతినిధులే కావాలనీ సమస్య ఉన్నట్లు మీ దృష్టికి రాగానే నాకెందుకులే అని అనుకోకుండా స్పందించి, సమస్యను గంటల వ్యవధిలోనే పరిష్కరించిన ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# ఏఐఎస్ఎఫ్ కోశాధికారిగా ఆంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక



**రాయదుర్గం టౌన్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా ఏఐఎస్ఎఫ్ కోశాధికారిగా ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఏఐఎస్ఎఫ్ రాయదుర్గం తాలూకా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ...రాయదుర్గం తాలూకా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేను చదువుతున్నప్పుడు అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ సంఘం విద్యార్థి సమస్యలు పట్ల ఉద్యమాలు చేస్తున్న సందర్భంలో ఆకర్షితునుడై విద్యార్థి సంఘంలో చేరి ఒక కార్యకర్త నుంచి తాలూకా అధ్యక్షుడుగా కార్యదర్శిగా జిల్లా సహాయక కార్యదర్శిగా ఇప్పుడు నా ఉద్యమాల్ని నేను చేస్తున్న పోరాటాలను అనంతపురం జిల్లా సిపిఐ పార్టీ మరియు ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ గుర్తించి నన్ను ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారిగా ఎన్నుకోవడం జరిగింది నా ఎన్నికకు సహకరించిన అనంతపురం జిల్లా సిపిఐ ఏఐఎస్ఎఫ్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను నాకు ఇచ్చిన ఈ పదవిని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థుల సమస్యలను తీర్చడం కోసం ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్నటువంటి సమస్యలను తీర్చడం కోసం నిరంతరం ఉద్యమాలను రూపొందిస్తూ పోరాటం నిర్వహిస్తానని అదేవిధంగా ఏ సమస్య వచ్చినా విద్యార్థులకు అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షాన ఉద్యమాలు చేయడానికి ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటానని తెలియజేస్తున్నాను.

# విద్యార్థులు చెడు మార్గాలు ఎంచుకోకండి

**-హోంగార్డు పిల్లలకు ప్రోత్సాహకర చెక్కులు అందజేత**
**- జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల- సూర్య వాస్తవం :** నంద్యాల జిల్లాలోని హోంగార్డ్ కుటుంబాలలోని విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా ,స్ఫూర్తిగా నిలవాలని జిల్లా ఎస్పీ కోరారు. ప్రస్తుతం 2023-2024 సంవత్సరంలో టెన్త్ ,ఇంటర్ పరీక్షలలో 80%, అంతకంటే ఎక్కువ శాతం ప్రతిభ కనబరిచిన 26 మందికి కొందరికి రూ.2000ల చొప్పున మరికొందరికి రూ.1000/- చొప్పున మొత్తం రూ.46,000లను ప్రోత్సాహకరంగా జిల్లా హోంగార్డ్స్ వెల్ఫేర్ ఫండ్ నుండి చెక్ లను జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా విద్యార్థినీ విద్యార్థులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డ్ కుటుంబాలను, పిల్లలను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే ఈ చిరు కానుకలు మీకు ముందున్న జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు ఇది ఒక ప్రోత్సాహకరంగా ఉంటాయని తెలియజేశారు. మీ ముందున్న ఈ రెండు సంవత్సరాలు అనగా ఇంటర్మీడియట్ చాలా కష్టంతో కూడుకున్నదని ఈ సమయాన్ని వృధా చేయకుండా బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానం చేరుకోవాలని ఆకాంక్షించారు. మీరు ఇప్పుడున్న వయస్సులో సెల్ ఫోన్స్ మరియు ఇతర సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లలో సమయం వృధా చేయకుండా అనవసరంగా బయట తిరుగుతూ చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు అలవాటు పడి మీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో ఉండాలంటే ఇది చక్కని అవకాశామని తెలియజేశారు.ఈ రెండు సంవత్సరాలు తల్లిదండ్రులు మీ పిల్లలపై నిఘా ఉంచాలని చెడు స్నేహాలకు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా వారిని నియంత్రించి మంచి మార్గంలో నడిపించాలని భవిష్యత్తులో మీ పిల్లలు దేనిపై రాణించగలరు తెలుసుకొని ఆ దిశగా ముందుకు నడిపించాలని అప్పుడే విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించగలరని, అన్ని కాంపిటీషన్స్ ఎగ్జామ్స్ లో పాల్గొనేలా మీ పిల్లలను సిద్ధం చేయాలని తెలియజేశారు. ఇప్పటివరకు మీ యొక్క పర్సనల్ లైఫ్ మరియు ప్రొఫెషనల్ లైఫ్ ను బ్యాలెన్స్ చేస్తూ మీ పిల్లలని చక్కగా చదివించారని ముందున్న చదువులలో మంచి మార్కులు సాధించే విధంగా మీ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. ఒకసారి మనం కలుసుకునేటప్పుడు ఈ 26 మంది మాత్రమే కాకుండా ఇంకా ఎక్కువ మందితో ఈ యొక్క హాల్ నిండిపోయి మీ పిల్లలకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా వారి జీవితాన్ని మంచి మార్గం వైపు నడిపిస్తారని ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు హెూంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, డి.ఎస్.పి శ్రీనివాసులు , ఆర్ఐ లు నాగభూషణం, మంజునాథ్ పాల్గొన్నారు.



# పాఠకులకు అవసరమయ్యే సౌకర్యాలు కల్పించండి

**- గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచండి**
**- విక్టోరియా రీడింగ్ రూమ్ సేవలను విస్తృతపరచండి: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల -సూర్య వాస్తవం :** గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమయ్యే ఆధునిక పుస్తకాలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గ్రంథాలయ సంస్థ ఇన్చార్జ్ లైబ్రేరియన్ ఆదేశించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న పింగళి సూరన స్మారక శాఖ గ్రంథాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ప్రతిరోజు గ్రంథాలయానికి ఎంతమంది పాఠకులు వస్తున్నారు, డిమాండ్ మేరకు పుస్తకాలు తెప్పిస్తున్నారా లేదా అని ఇన్చార్జి లైబ్రరీను ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపు జరిగిన వెంటనే పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను తెప్పించి అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రంథాలయంలో కంప్యూటర్ సిస్టంలు కూడా తక్కువగా ఉన్నాయని ఆన్లైన్ పరీక్షలకు ప్రిపేర్ ప్రిపేర్ అవ్వడానికి అవసరమయ్యే కంప్యూటర్ సిస్టములను కూడా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రంథాలయ భవనం పాక్షికంగా దెబ్బతినిందని, ఫ్లోరింగ్ కూడా మరమ్మత్తులు చేయాల్సి ఉందని సంబంధిత పనులు పూర్తి చేసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.







**విక్టోరియా రీడింగ్ రూమును సందర్శించిన కలెక్టర్**

ఆర్టీసీ బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న విక్టోరియా రీడింగ్ రూమును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. విక్టోరియా రీడింగ్ రూమ్ ఎప్పుడు స్థాపించారు, బైలాస్‌లో వున్న అంశాలు సంబంధిత వివరాలు అన్ని అందజేయాలని నంద్యాల ఆర్డీఓ మల్లికార్జున్ రెడ్డి ని కలెక్టర్ ఆదేశించారు. భవనానికి సంబంధించిన స్థలాల వల్ల ఎంత ఆదాయం వస్తుంది ఆడిట్ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రీడింగ్ రూమ్ సేవలు మరింత విస్తృత పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, నంద్యాల అర్బన్ తాసిల్దార్ కలెక్టర్ వెంట ఉన్నారు.

# నిధులున్నా.. పనులు చేయరా?

**- అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయండి**
**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణయా**

**నంద్యాల -సూర్య వాస్తవం :** జిల్లాలో 439 అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించిన మరుగుదొడ్ల నిర్మాణ పనులకు నిధులు వున్నా పనులు ఎందుకు చేపట్టడం లేదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు, మంచినీటి సౌకర్యంపై ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, సిడిపిఓ లతో సమీక్ష నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 439 అంగన్వాడీ కేంద్రాలలో 231 టాయిలెట్లు, 425 త్రాగునీటి పైప్ లైన్లో ఏర్పాటుకు ప్రభుత్వం 1.55 కోట్ల రూపాయలను విడుదల చేసిందని నిర్మాణ పనులు పూర్తి చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. గత సమావేశంలో 15 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యాన్ని కేటాయించినప్పటికీ 25% కూడా పూర్తి చేయలేకపోయాడా పోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.పూర్తయిన నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే పంపాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు పడుతున్నాయని, మెటీరియల్ తెప్పించుకుంటున్నామని, త్వరగా పూర్తి చేస్తామని రకరకాల కారణాలు చెప్పడం సరికాదన్నారు. డిఈలు బాధ్యతగా తీసుకొని అన్ని మండలాల ఏఈలతో పనులను చేయించాలన్నారు. సీసీ డ్రైన్ల నిర్మాణానికి సంబంధించి కేటాయించిన లక్ష్యాన్ని కూడా పూర్తి చేయలేకపోయారన్నారు. క్లస్టర్ సిడిపిఓలు ఏఈ లతో మాట్లాడి పనులు చేయించడానికి ఇబ్బందులు ఏంటి అని ప్రశ్నిస్తూ మాట్లాడుతున్నామని కాదు వెంటబడి పనులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. 25 అంగన్వాడి కేంద్రాలలో టాయిలెట్లు అవసరంలేదని చెప్తున్నారని వేరే అంగన్వాడి కేంద్రాల్లో నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంబంధిత సిడిపిఓలు ఆదేశించారు.101 సాక్ష్యం అంగన్వాడీలకు రూ.10వేల పోషక విలువలకు, రూ.16 వేలు రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలకు, 19,800 రూపాయలు అంగన్వాడీలలో మౌలిక వసతులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మంజూరైన అంగన్వాడి కేంద్రాలలో సంబంధిత పనులు క్షేత్రస్థాయిలో అమలు కావాలని... తాను స్వయంగా పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాల పనులను ఆర్డబ్ల్యూఎస్ శాఖకు అప్పగించాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు.



# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్‌డే నిర్వహణ

**- సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత**
**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల -సూర్య వాస్తవం :** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలిపారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**-125 అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి**
**-నిషేధ చట్ట ఉల్లంఘన బోర్డులను ప్రదర్శించండి**
**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల- సూర్య వాస్తవం:** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధ చట్టంలోని నిబంధనలను అతిక్రమించిన నిర్వాహకులను, సంబంధిత డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధ చట్టం అమలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 125 అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి, నిషేధ చట్టం నిబంధనలను అందరికీ కనపడేలా అర్థమయ్యే రీతిలో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయలు జరిమానా, డాక్టర్లు అతిక్రమిస్తే సంబంధిత డాక్టర్ల లైసెన్స్ రద్దు తదితర అంశాలను కూడా బోర్డులలో ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని అన్ని సెంటర్లలో 15 రోజులలో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేసి సంబంధిత ఏర్పాటు ఫోటోలను తనకు సమర్పించాలన్నారు. జిల్లాలో 145 ప్రైవేట్ ఆస్పత్రులు, 82 ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయని, ఇప్పటివరకు ఎన్ని అబార్షన్లు జరిగాయి, కారణాలు ఏంటి సంబంధిత వివరాలన్నీ తనకు సమర్పించాలని సూచించారు. జిల్లాలో పురుష స్త్రీ సెక్స్ రేషియో తక్కువగా ఉందని ఇందుకు సంబంధించి విశ్లేషణాత్మక నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సెక్స్ రేషియో గురించి మండలాల వారీగా సంవత్సరపు డేటాను తీసుకొని పరిస్థితులను నివేదికల్లో పొందుపరచాలన్నారు. ఇప్పటివరకు పోలీస్ సహకారం తీసుకొని ఎన్ని కేసులు నమోదు చేశారు, తీసుకున్న చర్యలపై కలెక్టర్ ప్రశ్నించారు.

## 20న జిల్లా చదరంగం జట్టు ఎంపిక పోటీలు

**నంద్యాల -సూర్య వాస్తవం :**నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీన క్రాంతి నగర్‌లో గల శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నంద్యాల జిల్లా రాపిడ్ ,బ్లిడ్జ్ విభాగాల్లో చదరంగం జట్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు డాక్టర్ జి.రవి కృష్ణ, జి.రామ సుబ్బారెడ్డి, శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత ఎస్. సుధాకర్ తెలిపారు.ఎంపికైన జట్లు పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం నందు జరగబోవు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాలని వివరాలకు ఫోన్ నెంబర్ 9010451585 సంప్రదించాలని కోరారు.

# టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

**- టీడీపీ జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు**



**నార్పల -సూర్య వాస్తవం:**టీడీపీ కూటమి ప్రభుత్వంలోనే గ్రామాభివృద్ధి సాధ్యమని టీడీపీ జిల్లానాయకులు ఆలం వెంకట నరసా నాయుడు తెలిపారు.శుక్రవారం మండలంలోని బొందలవాడ గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ....టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల్లో వెలుగులు నిండాయన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో గ్రామాల్లో సిసి రోడ్లు , వీధిలైట్లు , అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సర్పంచులకు పూర్తిగా బాధ్యతలు ఇస్తూ గ్రామాలకు నిధులు కేటాయించారన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గ్రామాలకు కేటాయించిన నిధులు కూడా వైయస్సార్సీపీ నాయకులు పక్కదారి పట్టించి కాజేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగావతి, ఎపిఓ ఎర్రమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది,టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మునగాకు పోషకాల గని

**గుమ్మగట్ట-సూర్య వాస్తవం:** మండలం కలుగోడు గ్రామం అంగన్వాడి కేంద్రంలలో కార్యక్రమానికి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిడిపిఓ పద్మావతి హాజరయ్యారు.ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి సూపర్వైజర్ అంజనమ్మ మాట్లాడుతూ... మునక్కాయలు నిత్యం మనం తినే ఆహారమే. అయితే మునక్కాయలే కాకుండా ఆకులోనూ అద్భుతమైన ఆరోగ్య యోజనాలున్నాయని పరిశోధనల్లో వెల్లడైంది. మునగాకులో ఎ, సి విటమిన్లు పుష్కలంగా వున్నాయి. మనం డబ్బులిచ్చి కొనే ఏ ఆకుకూరల్లోనూ మునగాకు స్థాయిలో ఈ విటమిన్లు వుండవు. అలాగే కాల్షియం, పాస్ఫరస్, ఐరన్ కూడా మునగాకులో పుష్కలంగా వుంటాయి. అసలు 4, 5 వేల ఏళ్ల నుంచే మన పూర్వీకులు మునగాకును మెడిసిన్ తయారీలో వినియోగిస్తున్నారంటే ఆ ఆకు గొప్పతనం ఇట్టే అర్థమవుతుంది. ఆయుర్వేదంలో 300లకు పైగా వ్యాధులను నయం చేయడానికి ఈ మునగాకును ఉపయోగిస్తారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం రూరల్ ఈశ్వరమ్మ,, గుమ్మగట్ట మండల్ సూపర్వైజర్ అంజనమ్మ, హీరేహాల్ మండల్ నాగరత్న, కలుగోడు టీచర్లు అనసూయ , శాంత లక్ష్మి,శాంతమ్మ, గీత ,కుళాయమ్మ ,అంగన్వాడీ కార్యకర్తలు బాలింతలు గర్భవతులు ఆయాలు పాల్గొన్నారు.





## జొన్నగిరి పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### -నేరాల నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి
### -పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలించిన జిల్లా ఎస్పీ







**పత్తికొండ టౌన్ -సూర్య వాస్తవం:** జొన్నగిరి పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ శుక్రవారం నాడు వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్, ఎక్సైజ్ కేసులను సమీక్షించారు.ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు.పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.బాధితులు పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.జిల్లా ఎస్పీ తో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , ట్రైనీ డిఎస్పీ ఉషశ్రీ, సిఐలు ప్రసాద్, గుణశేఖర్ బాబు, పులిశేఖర్, జొన్నగిరి ఎస్సై జయశేఖర్ ఉన్నారు.

## గాయపడిన విద్యార్థులకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

### - ఎన్ ఎస్ యు ఐ డిమాండ్



**డోన్- సూర్య వాస్తవం:** డోన్ లోని మోడల్ స్కూల్లో బస్సు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను కర్నూల్లోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని ఎన్ ఎస్ యు ఐ నాయకులు తెలుగు విజయ్ కుమార్ పరామర్శించడం జరిగింది.విద్యార్థుల బాగోగులను గురించి విచారించిన వారు కోలుకునే దానికి 6 నుంచి 8 నెలలు పడుతుందని వైద్యులు చెప్పారని అయితే విద్యార్థులకు భవిష్యత్తులో కూడా గాయాల వల్ల ఇబ్బందులు రావచ్చని దీని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వారు ఈ విద్యార్థులకు 50 లక్షలు ఎక్స్రేషియా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ డిపో మేనేజర్ బస్సులో కండక్టర్ లేకుండా మరియు బస్సులో కేటాయించిన సీట్ల కంటే ఎక్కువ మంది విద్యార్థులను తీసుకెళ్తున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల , బస్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల , స్కూల్ ప్రిన్సిపల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగ వహించడం వలననే ఈ ప్రమాదం జరిగిందని దీనికి ఈ ముగ్గురే పూర్తి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రజలపైన విద్యుత్తు భారాలు ఆపాలి

### - సీపీఎం డిమాండ్




**డోన్- సూర్య వాస్తవం:** శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సి పిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డోన్ కరెంట్ ఆఫీస్ (డి ఈ ) కార్యాలయం ముందు ట్రూ అఫ్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజల పైన విద్యుత్ భారలు ఆపాలని ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నక్కి శ్రీకాంత్ కోయిలకొండ నాగరాజు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శివరాం రహిమాన్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులపై ఇంధన సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని గతంలోని వైసిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను భారీగా పెంచిందని బాదుడే బాదుడు పేరుతో ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు నాయుడు చెప్పారు వైసిపి బాదుడుపోయి ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం గుద్దుడే గుద్దుడు మొదలుపెట్టిందని విమర్శించారు ట్రూ అప్ సర్దుబాటు పేరుతో 20వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపడం దుర్మార్గమన్నారు ఎప్పుడో వాడిన విద్యుత్ కు అప్పుడే బిల్లులు చెల్లించిన ఇప్పుడు మళ్లీ కట్టాల్సిందేనన్న ట్రూ అప్ చార్జీల పద్ధతిని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## తప్పిపోయిన విద్యార్థి ఆచూకీ లభ్యం

### -పత్తికొండ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ



**పత్తికొండ -సూర్య వాస్తవం:** పత్తికొండ ప్రభుత్వ హాస్టల్ నుండి తప్పిపోయిన విద్యార్థి ఆచూకీ నీ గంటల వ్యవధిలోనే ఛేదించారు పత్తికొండ పోలీసులు. గురువారం నాడు హాస్టల్ నుండి బాలుడు తప్పిపోయినట్టు ఫిర్యాదు మేరకు పత్తికొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని బృందాలుగా ఏర్పడి గంటల వ్యవధిలో బాలుడి ఆచూకీ కనిపెట్టి సంబంధిత హాస్టల్ అధికారులకు బాలుదీని అప్పగించారు. బాలుడి ఆచూకీ కోసం శ్రమించిన పత్తికొండ డీఎస్పీ, సీఐ,పోలీస్ బృందానికి జిల్లా ఎస్పీ అభినందించారు.

# పరిసరాలల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

### - వైద్య నిపుణులు కంచే లక్ష్మీనారాయణ



**రాయదుర్గం -సూర్య వాస్తవం :** పరిసరాలు ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని వైద్య నిపుణులు పెంచే లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షపు నీటి నిలువ వల్ల వచ్చే అంటూ వ్యాధులను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల అరికట్టవచ్చని ఆరోగ్య విద్యనిపుణులు ఆయన అన్నారు.శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో స్వచ్ఛ రాయదుర్గం స్వస్త కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించి ,ఆరోగ్య విద్య అందించారు మూడు రోజులపాటు అధిక వర్షాలు కురవడం వల్ల ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు పెరిగి దోమల ఉత్పత్తి జరుగుతుందని హెచ్చరించారు ఇంటి కాంపౌండ్ లోనే మిద్దెపై పాత గిన్నెలు చంబులు, కొబ్బరి చిప్పలు టైర్లు ఫ్లవర్ వాజ్ లలో వర్షపు నీరు చేయడం ద్వారా డెంగ్యూ వ్యాధి కారక దోమ ఎడిస్ ఈజిప్ట్ గుడ్లను పెట్టే అవకాశం ఉందని అందువల్ల వర్షపు నీరు చేరిన చిన్న చిన్న పాత్రలు చిప్ప లోని నీటిని తొలగించి వేయాలన్నారు ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా మట్టి వేయాలన్నారు మున్సిపాలిటీ నీరు పైపుల్లో లీకేజీల వల్ల కలుషితమయ్యే అవకాశం ఉంది కాబట్టి నీటిని 20 నిమిషములు మరగకాచి ఓడపోసి చల్లార్చి తాగాలని చెప్పారు పిల్లలు బహిరంగ మలవిసర్జన చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా మరుగుదొడ్లలో చేయించాలన్నారు బురద మురికి నీటిలో నడిచిన సందర్భంలో ప్రతిసారి కాళ్లు శుభ్రంగా కడుక్కొని ఇంటిలోకి వెళ్లాలని కోరారు ఆహార పదార్థాలను వండిన వెంటనే తిని మూతలు వేసుకోవాలని కోరారు ఈగలు దోమలు లేకుండా జాగ్రత్త తీసుకోవడం ద్వారా అతిసారం టైఫాయిడ్ కామెర్లు డెంగ్యూ మలేరియా నుండి రక్షణ పొందవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో సానిటరీ సెక్రెటరీ రవికుమార్ ఆరోగ్య పర్యవేక్షకురాలు శాంతకుమారి లక్ష్మి హెల్త్ సెక్రెటరీలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాలికను నమ్మించిన యువకుడిని అరెస్టు చేయాలి

### - రజక సంఘం నేతల డిమాండ్
### - బాధితురాలికి న్యాయం చేయాలంటూ వినతి

**శాంతిపురం -సూర్య వాస్తవం:** మండల పరిధిలోని రాళ్లబూదుగూరు గ్రామపంచాయతీకి చెందిన శెట్టి గాని కురుబూరులో ఓ బాలిక(13)ను మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేసి గర్భవతిని చేసిన వెంకటాచలం అనే నయవంచకుడిని అరెస్ట్ చేయాలంటూ కుప్పం నియోజకవర్గ రజక సంఘం నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ శెట్టి గాని కురుబూరులో గత ప్రభుత్వంలో వాలంటీర్ గా విధులు నిర్వహించిన ఎం వెంకటాచలం అనే యువకుడు అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి మోసం చేసి గర్భవతిని చేశాడని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఇలాంటి సంఘటన జరగడం విచారకరమని అన్నారు. పోలీసు అధికారులు అతడిని తక్షణమే అరెస్టు చేసి బాధితురాలికి న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా పల్లె పండుగ వారోత్సవాలు

### - నడింపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన టీడీపీ నేతలు




**శాంతిపురం-సూర్య వాస్తవం:** శాంతిపురం మండలం పరిధిలోని నడింపల్లి గ్రామంలో సర్పంచ్ జి.బాలకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పల్లె పండుగ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ప్రతి గ్రామంలోనూ సంపదను సృష్టించడం ద్వారా పంచాయతీ అభివృద్ధిని సాధించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం పల్లె పండుగ కార్య క్రమానికి శ్రీకారం చుట్టిందని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏపీ ఆర్ కుమార్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,పివి నాగరాజు,గోపాల్,నడింపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువుల వినియోగం పెంచండి



**శాంతిపురం-సూర్య వాస్తవం:** మండల పరిధిలోని కెనమాకులపల్లి,శెట్టిగాని కురుబూరు గ్రామాల్లో శుక్రవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి జి.అప్పోజి మాట్లాడుతూ మండలంలోని రైతులు వ్యవసాయ రంగంలో పురుగుమందుల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. సేంద్రీయ ఎరువులు విరివిగా ఉపయోగించి పంటలు పండించాలని ఆయన సూచించారు. ఉద్యాన పంటలకు వాణిజ్యవిపినిలో మంచి ఆదాయంలో ఇస్తుందని సేంద్రియ ఎరువులతో చేసిన పంటలకు అధిక లాభాలు వస్తాయని తెలిపారు.ఉద్యాన అధికారి వింధ్య మాట్లాడుతూ ఉద్యాన శాఖలో అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు.అనంతరం రాళ్ల బూదుగూరు పంచాయతీ శెట్టిగాని కురుబూరు గ్రామం వద్ద అధికారులు రాగి,వరి పంటలను పరిశీలించారు.ఈ కార్య క్రమంలో గ్రామంలోని స్థానిక నాయకులు కోదండ నాయుడు, రాధాకృష్ణ, రాజారెడ్డి,శివ,రైతులు,పట్టు పరిశ్రమ అధికారి రవీందర్ రెడ్డి మరియు ఉద్యాన సహాయకులు ఎస్ మనోజ్ కుమార్ మరియు జెడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది ,పాల్గొన్నారు.




## గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలు



**పామిడి -సూర్య వాస్తవం:** జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు పామిడి మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం 18వ తేదీనుంచి 23వ తేదీ వరకు గ్రామ సభలను నిర్వహిస్తు న్నట్లు తహసీల్దారు శ్రీధర్ మూర్తి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 18న సొరకాయల పేట, నెమళ్ల పల్లి, 19న అప్పాజీపేట, దేవరపల్లి, 21న గుణిమికొండ్ల కొట్టాల, పొగరూరు 22న రామగిరి, ఎద్దులపల్లి, 23న తంబళ్లపల్లి రామరాజు పల్లె, గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.రీ సర్వే కంప్లీట్ అయినది. ఈ రీసర్వే కంప్లీట్ అయిన గ్రామాలలో రైతులకు అపరిష్కృతంగా ఉన్న కొన్ని సమస్యలను అనగా జాయింట్ ఎల్పీఎం లను విభజించుట, కాతా నెంబర్లు మిస్ మ్యాచ్ అయివుంటే సరిచేయుట, పట్టాదారు పాస్ పుస్తకం నందు యజమాని పేరు గాని తండ్రి పేరు గాని తప్పుగా పడి ఉంటే సరి చేయుట, ఆధార్ నెంబర్లు సరి చేయుట, సెల్ ఫోన్ నెంబర్లు ఫీడ్ అయివుండకపోతే ఫీడ్ చేయడం, మ్యుటేషన్ లు చేయడం మరియూ తదితర రీ సర్వే మరియూ రెవిన్యూ సమస్యలపై పై షెడ్యూల్ నందు తెలిపిన తేదీల యందు అనగా 18-10-2024 నుండీ 23-10-2024 వరకు తెలియచేసిన విధంగా నిర్దేశిత గ్రామాల యందు గ్రామ సభలు తహసిల్దార్ ,రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ల ఆధ్వర్యంలో నిర్వహించబడును. సంబంధిత గ్రామ పరిపాలన అధికారి, సచివాలయ సర్వేయర్ ఈ సమావేశానికి హాజరవుతారు. కావున రైతులు ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తెలియజేయుచున్నాము.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం



**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం:** హిందూపురం టౌన్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం 33 కె వి, 11 కె వి లైన్ల అత్యవసర మరమ్మత్తుల కారణంగా 33/11 కె వి ఇండోర్ , శ్రీ కంఠపురం విద్యుత్ ఉప కేంద్రం పరిదిలోని పాండురంగ నగర్, కంసలపేట, మైన్ బజర్, అంబేద్కర్ నగర్, కోట, రైల్వే స్టేషన్ రోడ్డు, బాలాజీ సర్కిల్ ముక్కిడిపేట, నేతాజీ నగర్, డి. ఎల్. రోడ్డు. వి. డి. రోడ్డు అంబేద్కర్ సర్కిల్ రహమత్ పురం, సీ.పి.ఐ. కాలనీ సిల్క్ కాలనీ ఆర్.టి.సి. కాలనీ శాంతి నగర్, త్యాగరాజనగర్, గుడ్డం,డీ ఆర్ కాలనీ, డీ బీ కాలనీ, లక్ష్మీపురం శ్రీకంఠపురం మోడల్ కాలనీ నట్ బజార్ ఆజాద్ నగర్, సత్య నారాయణ పేట, ఎం.ఎఫ్. రోడ్డు బోయ పేట తిప్పుఖాన్ స్ట్రీట్, నింకంపల్లి రోడ్డు, బాపూజీ నగర్, గాంధీ నగర్, హస్నాబాద్, పరిగి రోడ్డు, నందు 19.10.2024 వ తేదీన శనివారం ఉదయం 08:00 గం౹౹ల నుండి 02:00 గం౹౹ల వరకు విద్యుత్ అంతరాయం ఉండును కావున వినియోగదారు లందరు సహకరించవలసిందిగా కోరడమైనది.

## డీఈ కార్యాలయం ఎదుట ధర్నా




**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిఈ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.డిఈ కార్యాలయంలో అధికారి కృష్ణవేణి వినతి పత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రత్యక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం గురించి. ప్రజలపై బాదుడే బాదుడు అని మాట్లాడినారు. ఇప్పుడు కూటమి బాదుడు. ఉమ్మడి బాదుడు మొదలైంది. విద్యుత్తు పేరుతో 814 కోట్లు ఇంధన సర్దుబాటు చార్జీల ట్రూ అప్ చార్జీల పేరుతో. కరెంటు వాడు తున్న వారిపై రెండు కోట్ల మంది వినియోగదారులపై భారం వేయడానికి రంగం సిద్ధం చేశారు. 18వ తేదీన విద్యుత్తు నియంత్రణ మండలి మొక్కుబడి తంతులాగా బహిరంగ విచారణ జరుపబోతుంది ఇది 2022 2023 సంవత్సరం సంబంధించి వాడకున్న. కరెంటు బిల్లులు కట్టనప్పటికీ. మీరు కట్టిన బిల్లులు చాలా లేదు. అని మళ్లీ ఇప్పుడు రెండు సంవత్సరాల తర్వాత జనం దగ్గర. వసూలు చేయడానికి ట్రూ అప్ సర్దుబాటు పేరుతో కూటమి ప్రభుత్వం. నెలకు సగుటున వినియోగదారులపై 350 కోట్ల భారం పడుతుందని జడ్పీ శ్రీనివాస్ అన్నారు. పాత ప్రభుత్వం బాదుడే బాదుడని ప్రజలపై కరెంటు చార్జీలు పెంచారు. మేము అధికారంలోకి వస్తే చార్జీలు పెంచమని హామీ ఇచ్చారు కూటమి ప్రభుత్వం. మాట మార్చి ఎప్పుడు కరెంటు చార్జీలు పెంచడానికి ప్రయత్నం చేయడం ప్రజలను మోసం చేయడమే. చరిత్రలో ఇంత ట్రూ అప్ చార్జీలు భారం వేయడం అనేది ఏనాడు లేదు దీన్ని పూర్తిగా రద్దు చేయాలని అసలు ట్రూ ఆఫ్ చార్జీల విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికే ప్రజలు అనేక ధరలు పెరిగి చాలీచాలని ఆదాయాలతో కోట్లాదిమంది జనం. జీవనం గడుపుతున్నారు ఇలాంటి పరిస్థితుల్లో ఇతర భారాల తో పాటు. మళ్ళీ కరెంటు చార్జీలు పెంచడం సరైనది కాదు ప్రభుత్వం ఈ పద్ధతుల్లోనే పరిపాలన చేస్తే సిపిఎం పార్టీగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని తెలియజేశారు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావాలి సిఐటియు నాయకులు రాము, సదాశివరెడ్డి పట్టణ నాయకులు ఆంజనేయులు నందీశ్వర నాగప్ప గోపాల్ పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో ప్రజాప్రతినిధులు



**దువ్వూరు, సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ సన్నపల్లె దస్తగిరి నూతన గృహప్రవేశమునకు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి, శాసనమండలి సభ్యులు ఆర్ రమేష్ యాదవ్ లు శుక్రవారం హాజరై నూతన గృహప్రవేశం ప్రారంభోత్సవం చేశారు. మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామానికి చెందిన సన్నపల్లె దస్తగిరి దంపతులు పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఎమ్మెల్సీ రమేష్ యాదవులను సాధారణంగా ఆహ్వానించారు. వారు నూతన గృహప్రవేశము రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం తేనేటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, సంఘన లక్ష్మీనారాయణరెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సంఘన హరినాదరెడ్డి, కోగటం వీరారెడ్డి, మంచాల రాజగోపాల్ రెడ్డి, యేమిరెడ్డి చంద్రబాబుల రెడ్డి, దుర్గం శివ నాగేంద్ర, నారుపల్లె విజయభాస్కర్ రెడ్డి, ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, నారుపల్లె చక్రధర్ రెడ్డి, తుమ్మల చిన్న, బొమ్ము ఓబుల రెడ్డి, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, ముడుమాల శివ శంకర్ రెడ్డి, పల్లె రామయ్య,జెస్టాది రఘు, దాదాన పద్మనాభరెడ్డి, పెద్ద ఎత్తున వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీగా (ఏ.ఆర్) గా రమణయ్య



**కడప బ్యూరో, సూర్యవాస్తవం:** కడప జిల్లా పోలీస్ శాఖ నూతన అదనపు ఎస్.పి (ఏ.ఆర్) గా బి.రమణయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.వి కృష్ణారావు ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తిరుపతి జిల్లాలో అదనపు ఎస్.పి ఏ.ఆర్ గా విధులు నిర్వర్తిస్తున్న బి.రమణయ్య ను కడప జిల్లాకు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** ఈ నెల 22 వ తేదిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పట్టణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడ్యాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం అధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా కార్యక్రమం ద్వారా ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, అమర రాజ గ్రూప్, ఇన్నొవ్ సోర్సు (ఎస్.బి.ఐ కార్డ్స్) వంటి ప్రముఖ 3 కంపెనీలలో ఉద్యోగాల కొరకు స్థానిక కొర్రపాడు రోడ్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్వ్యూలు జరుగుతాయని వివరించారు. ప్రొద్దుటూరు మరియు వైఎస్ఆర్ కడప జిల్లా నందు పనిచేయుటకు 10%, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా చదివి 18 నుండి 30 సంవత్సరములు వయస్సు కలిగిన యువతి, యువకులు అర్హులని తెలిపారు. వేతనము నెలకు రూ.10,000 నుండి 20,000 వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు మరిన్ని వివరాలకు మరియు రిజిస్ట్రేషన్ కొరకు 8886297300 ను సంప్రదించాలన్నారు.

## బీసీ సమాఖ్య జనరల్ బాడీ సమావేశం



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** ఈనెల 20 వ తేదీన సాయంత్రం 5గంటలకు స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని బిసి సమాఖ్య కార్యాలయంలో బీసీ సమాఖ్య జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తామని బీసీ సమాఖ్య జనరల్ సెక్రెటరీ బి.వి.రమణ రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ శాశ్వత సభ్యులతో సమాఖ్య యొక్క అభివృద్ధి, సంఘసేవ గత జనరల్ బాడీ మీటింగ్ నుండి నేటి వరకు జరిగిన చర్చలు, తీర్మానాలు, పాలకవర్గం పునః పరిశీలన, కొత్త పాలకవర్గ ఎన్నిక, ఎన్నికలకు వెళ్ళుట కొరకు శాశ్వత సభ్యుల ద్వారా చర్చలు జరిపి ఆమోదించుట కొరకు ఈ సమావేశంలో శాశ్వత సభ్యులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## విపంచిక ఖండకావ్య ఆవిష్కరణ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** స్థానిక శ్రీకృష్ణగీతాశ్రమంలో ఆదివారం ఉదయం డాక్టర్ పెరుగు భవానీ శంకర్ రచించిన 'విపంచిక' ఖండకావ్యావిష్కరణ చేస్తున్నట్లు రచయిత జింకా సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది రచయిత రెండవ కావ్యమని దేశభక్తి భావాలు, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు తదితర వాటి గురించి వివరించారన్నారు. భవానీ శంకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెంగల వీరాంజనేయులు, వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు డాక్టర్ సోమా లక్ష్మీనరసయ్య, విభాగ సంపర్క ప్రముఖ్ మారెళ్ల మల్లిఖార్జునరావు, ప్రముఖ కవులు విష్ణుప్రసాద్, డాక్టర్ బుర్రి సుబ్బరాయుడు యాదవ్ పాల్గొంటారన్నారు. సాహితీ అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

# గార్మి వేడుకల్లో ప్రజాప్రతినిధులు

**- ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి**





**దువ్వూరు, సూర్య వాస్తవం:** కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి మైదుకూరు మాజీ శాసనసభ్యులు సెట్టిపల్లె రఘురామిరెడ్డి శాసనమండలి సభ్యులు ఆర్ రమేష్ యాదవ్ మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో గార్మి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇడమడక గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కడ్డీల నాగరాజు కుటుంబం నగిరి శ్రీకాంత్ ఆహ్వానం మేరకు ఇడమడక గ్రామంలోని గార్మి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గార్మి పండుగ వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ప్రతి ఒక్కరు నిలవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరగంరెడ్డితిరుపాల్ రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, సంఘన హరినాథ్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులురెడ్డి కోగటం వీరారెడ్డి, గోపిరెడ్డి ఓబులరెడ్డి, మంచాల రాజగోపాల్ రెడ్డి, తుమ్మల చిన్న, బొంతపల్లి వెంకట సుబ్బారెడ్డి, జేస్టాది రఘు, రాజుపాలెం మహబూబ్ షరీఫ్, యేమిరెడ్డి చంద్రఓబులరెడ్డి, సన్నపల్లి దస్తగిరి, దుర్గం శివ నాగేంద్ర, నాగ సుధాకర్ రెడ్డి, రమణయ్య నాయుడు, సానేపల్లి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లెల్ల లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**చెన్నూరు, సూర్య వాస్తవం:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్పీ సీఈవో ఓబులమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మండలంలోని కొక్కరాయపల్లి గ్రామంలో 13 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా తమ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత కల్పించడమే కాకుండా, అక్కడ ఉన్నటువంటి మౌలిక సదుపాయాలన్నీ కూడా నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులను కేటాయించడమే కాకుండా అక్కడ ఉన్న పనులు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. వచ్చిన నిధులతో గ్రామ ప్రజలు, అధికారులు సమన్వయంతో పనులను నాణ్యతగా చేపట్టేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, టిడిపి నాయకులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ జ్యోతి, సుధాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఉమామహేశ్వర్ రెడ్డి, పిఆర్ ఏఈ మల్లికార్జున రావు కార్యదర్శి శివ కుమార్ రెడ్డి వాసుదేవ రెడ్డి, రాంప్రసాద్, సూర్య, ఐసిడిఎస్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన



**చెన్నూరు, సూర్య వాస్తవం:** సమాచార హక్కు చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులతో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కే శ్రీదేవి మాట్లాడుతూ, ప్రతి కార్యాలయ ఆవరణలో సమాచార హక్కుకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సెక్షన్ 7 (1) ప్రకారం దరఖాస్తు స్వీకరించిన నాటి నుండి 30 రోజులలోపు దరఖాస్తుదారుడు ఏదైతే సమాచారం కావాలని అడిగారో వారు అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని తెలియజేశారు. సెక్షన్ 8(1) ప్రకారం సమాచారం బహిర్గతం నుండి మినహాయించిన సమాచారంనుగూర్చి తెలియజేయడం జరిగింది. ఏదైతే దరఖాస్తుదారుడు సమాచారం అడిగినప్పుడు, ఆ సమాచారాన్ని అధికారులు గడువులోగా ఇవ్వకపోతే సెక్షన్ 19 (1) ప్రకారం పై స్థాయి అధికారులకు అప్పీలు చేసుకోవాలని తెలియజేశారు. తమ సమస్యలపై దరఖాస్తుదారులు తగు సమాచార నిమిత్తం ఆయా కార్యాలయాలలో దరఖాస్తు చేసుకొని గడువులోగా తగు సమాచార పొందే హక్కును పౌరులకు ప్రభుత్వం కల్పించిందని ఆమె సమాచార హక్కు చట్టం పై రైతులకు అవగహన కల్పించడం జరిగింది.

# గ్రామాల్లో అభివృద్ధి పనులకే పల్లె పండుగ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం గ్రామాలలో చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలిపేందుకే పల్లె పండుగ నిర్వహిస్తున్నామని టిడిపి నంగనూరు పల్లె గ్రామ కన్వీనర్ మేకల సుబ్బరామయ్య అన్నారు. శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నంగనూరు పల్లె గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే సిమెంటు రోడ్డు నిర్మాణానికి టిడిపి నేతలు, అధికారులు కలిసి భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లుతో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అయా పనులు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు తెలిసేలాగా పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న గుర్రప్ప, నాగేష్, డీలర్ గుర్రప్ప, శావలి గంగయ్య, చాపాటి పెద్ద పుల్లన్న, చిన్న ఓబులేసు, సిసింద్రీ, కాంట్రాక్టర్ నాగేష్, పంచాయతీ రాజ్ ఏఈఈ గణేష్, ఏపిఓ మహేశ్వర రెడ్డి, సైట్ ఇంజనీర్ సురేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిషోర్, పంచాయతీ కార్యదర్శి సూర్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట పంచాయతీలో సీసీ రోడ్లకు భూమి పూజ



**దువ్వూరు, సూర్య వాస్తవం:** తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని, జిల్లా నీటి యాజమాన్య సంస్థ కడప వారి సూచనల మేరకు ఈ నెల 14 వ తేది నుంచి 21 వ తేది వరకు ఆయా గ్రామాలలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పనులను ప్రారంభించినట్లు టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ డాక్టర్ వసంత్ కుమార్ లు పేర్కొన్నారు. అందులో భాగంగా శుక్రవారం చింతకుంట గ్రామ పంచాయతీలో 24.5 లక్షల అంచనా వ్యయంతో సిమెంటు రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. పంచాయతీలోని సి. బయనపల్లె, చింతకుంట, రామాపురం గ్రామాలలో సిమెంట్ రోడ్లకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ కమ్మ బాయ్ గారి హుస్సేన్ షా,గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, శేషాద్రి నాయుడు, లక్ష్మయ్య యాదవ్, రఘునాథ నాయుడు, భాష, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# సీపీఎం మహాసభలు జయప్రదం చేయండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**కడప బ్యూరో, సూర్యవాస్తవం:** 2024 అక్టోబర్ 18 వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు కడప స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం జిల్లా కార్యాలయంలో, సిపిఎం కడప జిల్లా 12 వ మహాసభలు, కడప నగరంలో డిసెంబర్ 14, 15, శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ తో కూడిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు "ప్రెస్ మీట్" నిర్వహించి కరపత్రాలు విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు భారతదేశంలో మొన్న జరిగిన 18వ సార్వత్రిక ఎన్నికల్లో, నరేంద్ర మోడీ బిజెపి తన సొంత బలాన్ని పూర్తిగా కోల్పోయిందని, మిత్రపక్షాలైన టిడిపి, జేడీయు, బాబు, నితీష్ లపై ఆధారపడి నేడు ఎన్డీఏ ప్రభుత్వం నడుస్తోందని గుర్తు చేశారు. బిజెపి ఫాసిస్ట్ విధానాలకు నాడు ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి అండగా నిలిస్తే, నేడు చంద్రబాబు నాయుడు బాసటగా ఉన్నారని ఎద్దేవ చేశారు. సొంత ప్రయోజనాల కోసం జగన్ జాడల్లోనే, బాబు మోడీ సర్కార్కు మద్దతు నడుస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను బాబు మోడీకి తాకట్టు పెడుతున్నారని ఇది ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు. నాడు జగన్ తన ఎంపీల బలాన్ని ప్రాజెక్టులకు నిధులు సాధించడానికి, కేంద్రంపై ఒత్తిడి లేకుండా బిజెపి పని సులభం చేశారని, నేడు చంద్రబాబు నాయుడు చేస్తున్న పని కూడా అదేనని, వీరి ఇరువురు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను బిజెపికి తాకట్టు పెట్టినవారుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. మరోవైపు జనసేన పవన్ కళ్యాణ్ తన నటన చాతుర్యంతో తిరోగమన విధానాలైన ఆర్ఎస్ఎస్, వి హెచ్ పి, బజరంగ్దళ్, బిజెపి, సనాతన ధర్మం పేరిట మళ్లీ దేశంలో రాష్ట్రంలో మతవ్యవస్థను, కుల వ్యవస్థను, వర్ణ వ్యవస్థను, కుల వివక్షతను, శ్రీ స్వేచ్ఛ హరణ, మైనార్టీలపై వివక్షత దాడులు పెంచే బిజెపి అజెండాను నెత్తినెత్తుకొని ప్రచారం చేస్తున్నాడని, ప్రజలు వీరి అజ్ఞానాన్ని చూసి, విని, ముక్కున వేలు పెట్టుకొని చూస్తున్నారని, అయినా ఆయన ధోరణిలో మార్పు రాలేదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మానసిక అభివృద్ధిని, పురోగతిని, తిరోగమనం వైపు మళ్ళించాలని చూస్తే ప్రజలు ఎప్పటికీ అటువంటివారిని క్షమించరని హెచ్చరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం, కడప జిల్లా 12వ మహాసభలు, కడప నగరంలో 2024 డిసెంబర్ 14, 15, తేదీలలో శని, ఆదివారాల నందు నిర్వహిస్తున్నామని, మొదటి రోజు ప్రదర్శన "బహిరంగ సభ" నిర్వహిస్తామని, సిపిఎం జాతీయ రాష్ట్ర నాయకత్వం కడప బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. రెండవ రోజు ప్రతినిధుల మహాసభల్లో కడప జిల్లా సమగ్ర అభివృద్ధిపై, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై, పారిశ్రామిక అభివృద్ధి కొరకు, వ్యవసాయ సంక్షోభం నుండి రైతాంగాన్ని వెలుపలకు తెచ్చే చర్యలపై, కార్మిక వర్గం పనికి తగ్గ వేతనం కొరకు, విద్యార్థి, యువకుల ఉపాధి అవకాశాల అభివృద్ధికి, మహిళల స్వేచ్ఛ, భద్రత ప్రగతి కొరకు, మైనార్టీల రక్షణలకు "సబ్ కమిటీ"లు వేసి చర్చించి "తీర్మానాలు" చేసి భవిష్యత్తు మూడు సంవత్సరాలు ఉద్యమాల, పోరాటాల, కార్యక్రమాలు, రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్. సుబ్బమ్మ, ఏ.రామ్మోహన్, బి. మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ చదివే విద్యార్థికి ప్రాక్టికల్ నాలెడ్జ్ అవసరం




**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** బిటెక్ చదివే ప్రతి విద్యార్థికి ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమని జేఎన్టీయు ఏ అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని లింగాపురం లో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం (టెక్నోహాలిక్- 2కె24) నిర్వహంచడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. బిటెక్ చదివే ప్రతి విద్యార్థి ఈ సింపోజియంలో పాల్గొనేందుకు అర్హులని, వివిధ ప్రాంతాల కాలేజీల నుండి దాదాపు 639 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఇందులో ఐసీఈ, సియస్, సియఈ - ఏఐఎంఎల్, ఈఈఈ, మెకానికల్, సివిల్ బ్రాంచిలకు సంబంధించిన టాపిక్స్ పై పేపర్ ప్రజంటిషన్, టెక్నికల్ క్విజ్, కోడింగ్ కాంటెస్ట్ (పైథాన్ / జావ /సి) ఈవెంట్స్ నిర్వహించి, ఎంపికైన ప్రతి బ్రాంచి వారికి మొదటి బహుమతిగా 2000, రెండవ బహుమతిగా 1500, మూడవ బహుమతిగా 1000, పాల్గొన్న ప్రతి విద్యార్థికి కన్సొలేషన్ బహుమతితో పాటు సర్టిఫికేషన్ ఇవ్వబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయు ఏ అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ సురేష్ బాబు, న్యాయనిర్ణయతలుగా ప్రొఫెసర్ జయచంద్రారెడ్డి (మెకానికల్), డాక్టర్ కిరణ్ మరియు డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి (సియస్ఈ) డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి (ఈఈఈ) డాక్టర్ సంతోష్ కుమార్ (ఈసిఈ), వైయస్ఆర్ ఇంజనీరింగు కాలేజి ప్రొద్దుటూరు మరియు రాజంపేట అన్నమాచార్య యునివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ గౌస్ పీరాలు వ్యవహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సురేష్ బాబు మాట్లాడుతూ బిటెక్ చదివే ప్రతి విద్యార్థికి ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమైనదని, ఈ వేదిక ద్వారా వేర్వేరు కాలేజీ విద్యార్థులు తమ నాలెడ్జిని షేరు చేసుకోవాలన్నారు. ఛైర్మన్ బసిరెడ్డి రాళేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో టెక్నాలజీ పై యుద్ధం చేయాలని అపుడే మంచి అమాశాలు లభిస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ లటతాను కళాశాలలో 2019 నుండి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గోన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి

# కూటమి ప్రభుత్వం కృషి



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** వైసిపి ప్రభుత్వం విస్మరించిన పంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కల్లూరు మండల టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం మండలంలోని కల్లూరు గ్రామ పంచాయతీలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేయబోయే సిసి రోడ్డు నిర్మాణ పనులకు వారు అధికారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో గ్రామ పంచాయతీల అభివృద్ధి శూన్యమన్నారు. పంచాయతీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టి సారించారని వివరించారు. పల్లెల్లో జరిగే అభివృద్ధిని ప్రజలకు తెలిపేందుకే ఈ పల్లె పండుగ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈఈ గణేష్, ఏపిఓ మహేశ్వర రెడ్డి, సైట్ ఇంజనీర్ సురేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిషోర్, టిడిపి నాయకులు గోపి యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నరసింహారావు, నిరంజన్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యుడి మృతికి రెడ్యం సోదరుల సంతాపం



**మైదుకూరు మేజర్, సూర్య వాస్తవం:** మైదుకూరు మండల కేంద్రమైన ఖాజీపేటకు చెందిన ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ మారం రెడ్డి పల్లె లక్ష్మీనారాయణ (60) సంవత్సరాలుగా స్థానికంగా ఉంటూ పేదల డాక్టర్ గా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారని వైసీపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు కొనియాడారు. శుక్రవారం సాయంత్రం డాక్టర్ లక్ష్మీనారాయణ స్వగృహం ఖాజీపేటలో వారి మృతదేహంపై రెడ్యం సోదరులు పూలమాలవేసి ఘన నివాళులర్పించి సంతాప వ్యక్తం చేశారు. వారి కుమారులు ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ అసిస్టెంట్ విజయభాస్కర్, బ్రహ్మంగారిమఠంలో ఆర్ఎంపి వైద్యుడిగా పనిచేస్తున్న ఉదయ్ కుమారులను రెడ్యం సోదరులు పరామర్శించి జరిగిన విషయాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రెడ్యం సోదరులు మాట్లాడుతూడాక్టర్ లక్ష్మీనారాయణ ఇరవై సంవత్సరాల వయసులో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారాంపురం మండలం మారం రెడ్డి పల్లె నుండి ఖాజీపేటకు వచ్చి 60 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో రాణించారన్నారు.మా తండ్రి కీర్తిశేషులు రెడ్యం సుబ్బారెడ్డి కాలం నుండి మా కుటుంబంతో సన్నిహితంగాఉండేవారని అటువంటి వ్యక్తి మరణించడం తాము జీర్ణించుకోలేక పోతున్నామని ఆవేదన చెందారు. వారి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యం స్థైర్యము మనో నిబ్బరం ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం సోదరులు తెలిపారు.

# సీసీ కెమెరాలపై స్వర్ణకారులకు అవగాహన



**పులివెందుల, సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల పట్టణంలో నీ స్వర్ణకారులకు సీసీ కెమెరాలపై పులివెందుల పట్టణ సిఐ జీవన్ గంగానాథ్ బాబు, ట్రాఫిక్ సిఐ హాజీవల్లి, ఎస్ఐ నారాయణ ల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని స్వర్ణకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ స్వర్ణకారులు తప్పకుండా వారి వారి దుకాణాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఏవైనా అనుకోని సంఘటనలు జరిగిన లేదా దుకాణంలో దొంగతనాలు సంభవించిన సీసీ కెమెరాలు ఉండడం వల్ల దొంగలను లేదా ఇతర సంఘటనలో పాల్గొన్న వ్యక్తులను చాలా సులువుగా గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి ప్రతి దుకాణం వద్ద స్వర్ణకారులు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారులు పాల్గొన్నారు.

# సీతారామాలయంలో భాగవత పఠనం



**వేముల, సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలం స్థానిక భూమయ్యగారి పల్లి గ్రామంలో శ్రీసీతారామలయంలోచివరి రోజుకొన సాగు తున్న భాగవతపఠనం ఓం నమో భగవతే వాసు దేవాయ భాగవత సప్తాహము రామాలయంలో పులివెందుల భాగవత భక్త సమాజం వారిని ఆహ్వానించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నిర్వహిస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో చివరి రోజు భాగవతంలోని భాగ వత పఠన పూర్వభాగంలోని శ్రీకృష్ణుని యొక్క జననము బాల్యము మరియు శ్రీకృష్ణ లీలలు లాంటి ఘట్టాల గురించి చక్కగా భాగవతులు పఠనము కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమం ఈరోజు తో ముగించబడుతుంది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు భాగవతులు, భాగవతోత్తములు, భాగవత భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి శ్రీకృష్ణ పరమాత్మ యొక్క కృపాకటాక్షములకు పాత్రులవుతారని ఆలయ అర్చకులు, నిర్వాహకులు, గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# లింగాలలో 'పల్లె పండుగ'



**లింగాల, సూర్య వాస్తవం ప్రతినిధి:** నియోజకవర్గంలోని లింగాల మండలం లింగాల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కింద చేపట్టే పనులకు సంబంధించి ఈ రోజు రెండు సిమెంట్ రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ జ్యోతి, ఏపీఓ గంగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణరెడ్డి, ఈసీ భాస్కర్, సైట్ ఇంజనీర్ నారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాబు, సచివాలయం సిబ్బంది పుల్లమ్మ, సంజీవ్, అంగన్వాడి సిబ్బంది, నాయకులు అలవలపాటి తిరుపాల్ రెడ్డి, బోగతి సూర్య ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

# వాక్ ఫర్ ఫ్రీడమ్‌ను జయప్రదం చేయాలి



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** వాక్ ఫర్ ఫ్రీడమ్ ను జయప్రదం చేయాలని ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పిలుపునిచ్చారు. పట్టణంలోని పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో శనివారం 19వ తేదీన నిర్వహించబోవు వాక్ ఫర్ ఫ్రీడమ్ కు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం డిఎస్పి భక్తవత్సలం చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలని డిఎస్పీని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి.ఎస్. నారాయణ, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అధ్యక్షుడు మోరే లక్ష్మణ్ రావు, ప్రాణదాత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బచ్చల సునీల్, రోజా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కుతుబుద్దీన్, స్నేహా సేవా సమితి అధ్యక్షుడు మధు సూధన్ రెడ్డి, కృప ఫౌండేషన్ నిర్వాహకురాలు సంధ్య పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )